
# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల


గురువారం 18 జనవరి 2024 16 పేజీలు


**డా.బిఆర్ అంబేద్కర్,చత్రపతి శివాజీ,బతుకమ్మ విగ్రహాలు ఆవిష్కరణ**



2లో...

# పత్తి రైతన్న పరేషాన్



2 లో..

**దిగుబడులు లేక దిగాలు పడుతున్న పత్తి రైతు**

**గిట్టుబాటు ధర లేకపోవడంతో చేనులో ఉంచిన పత్తి**

**వ్యాపారుల మాయలో మోసపోతున్న రైతులు**

**పెట్టుబడులు మీదపడుతున్నాయని రైతు ఆందోళన**

కోనరావుపేట,ప్రభాతవార్త: తెల్లబంగారం రైతు ఇంట్లో సిరులు కురిపిస్తాయని గంపెడు ఆశతో ఉన్న పత్తి రైతన్నకు నిరాశే మిగిలింది. ఈ ఏడాది సంవృద్ధిగా వర్షాలు కురియకపోవడంతో రైతులు ఆశించినంతగా పత్తి పంట దిగుబడులు రాలేదు. వచ్చిన దిగుబడులకు గిట్టుబాటు ధర రాక రైతున్న పరేషాన్ అవుతున్నాడు. పత్తి పంట సాగు చేస్తే పెట్టిన పెట్టుబడులు సైతం మీద పడే పరిస్థితి నెలకొందని రైతులు దిగాలు చెందుతున్నారు. వరి పంట సాగు తర్వాత రైతులు అత్యధికంగా పత్తి పంట సాగు చేస్తూ, జీవనం సాగిస్తున్నారు.

## మెడికల్ బోర్డు అన్‌ఫిట్ కోసం
# మోసగాళ్లను నమ్మకండి



సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం

గోదావరిఖని, ప్రభాతవార్త: అనారోగ్య కారణాలతో విధినిర్వహణ చేయలేని సింగరేణి ఉద్యోగుల కోసం సంస్థ నిర్వహించే మెడికల్ బోర్డును అత్యంత పారదర్శకంగా, బాధ్యతాయుతంగా, అక్రమాలకు తావు లేకుండా నిర్వహిస్తున్నామని, ఎవరైనా మోసగాళ్లు డబ్బు తీసుకొని అన్‌ఫిట్ చేస్తామని ప్రలోభ పెడితే వాటిని నమ్మవద్దని సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు.

2లో...

- ప్రతి దశలో రైతులకు అండగా ఉంటూ అవసరమైన సలహాలు అందించాలని వ్యవసాయాధికారులకు ఆదేశం



2 లో..

## రైతులతో కలిసి వరి నాట్లు వేసిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: నారు మడి నుంచి పంట అమ్మకం వరకు ప్రతి దశలో రైతుకు అండగా ఉంటూ అవసరమైన సలహాలు, సూచనలు అందజేసి, రైతు లాభదాయక సాగు చేసే దిశగా అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు.

## 15 రోజుల్లగా సిఎంఆర్ డెలివరీ
# లక్ష్యం పూర్తి చేయాలి

2 లో..




- తహసీల్దార్‌లు ప్రత్యేక దృష్టి సారించాలి
- వచ్చే సోమవారంకల్లా పెండింగ్ రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

సిరిసిల్ల బ్యూరో, జనవరి 17, ప్రభాతవార్త : వచ్చే 15 రోజుల్లోగా సిఎంఆర్ డెలివరీ లక్ష్యాన్ని పూర్తి చేయాలని జిల్లాలోని తహసీల్దార్లను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు.

# పత్తి రైతన్న పరేషాన్



మొదటి పేజీ తరువాయి..

వరి పంట సాగు తర్వాత రైతులు అత్యధికంగా పత్తి పంట సాగు చేస్తూ, జీవనం సాగిస్తున్నారు. గతంలో ప్రతి ఎకరాకు 8 క్వింటాళ్ల నుంచి 12 క్వింటాళ్ల వరకు దిగుబడులు వచ్చేవి. ప్రస్తుతం ఎకరాకు 5 క్వింటాళ్ల నుంచి 8 క్వింటాళ్ల పత్తి దిగుబడులు మాత్రమే వస్తున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. పత్తి పంట సాగు చేసే సమయంలో వ్యవసాయ కూలీల ధరలు సైతం అధికంగా పెరిగినాయి. రోజూ కూలీ రూ.300 నుంచి రూ.400ల వరకు చెల్లిస్తున్నారు. కానీ ప్రభుత్వం పత్తి ధర రూ.7020 ప్రకటించినప్పటికి, సీసీఐ కటింగ్‌లు,నాణ్యత పేరిట ధర తగ్గించి కొనుగోలు చేపడుతున్నారు. దీంతో రైతులు వ్యాపారుల వైపు చూస్తున్నారు. ఇదే అదునుగా భావించిన వ్యాపారులు నిండాముంచుతున్నారు. కోనరావుపేట మండలం మెట్టప్రాంతం కావడంతో వరి పంట తర్వాత అత్యధికంగా పత్తి పంట సాగు పై రైతులు మొగ్గు చూపుతున్నారు. మండలంలో సుద్దాల,కనగర్తి,మర్తన్‌పేట,నిజామాబాద్,పల్లిమక్త, నాగారం, ధర్మారం, మల్కపేట గ్రామాల్లో ఎక్కువగా పత్తి పంట సాగు చేస్తున్నారు. అయితే రెండేళ్ల క్రితం క్వింటాళ్లకు పత్తి ధర రూ.10 వేల వరకు ఉండేది. ప్రస్తుతం ధర బహిరంగా మార్కెట్‌లో రూ.6500 నుంచి రూ.6700ల వరకు మాత్రమే పలుకుతోంది. దీంతో రైతులు పత్తిని అమ్మేందుకు ముందుకు వస్తలేరు. ఉన్న పత్తిని కొన్ని చేనులోనే ఉంచుతున్నారు. ఒక వేళ పత్తిని విక్రయించేందుకు సీసీఐకి తీసుకవెళ్లితే నాణ్యత పేరుతో కోతలు విధిస్తున్నారని రైతులు మండిపడుతున్నారు.అంతర్జాతీయ మార్కెట్‌లో కాటన్ ధరలు,పత్తి గింజల ధరలు,పత్తి నూనెల ధరల పైనే పత్తి రేటు ఆధారపడి ఉంటుందనీ అధికారులు చెబుతున్నారు. నాణ్యత లేని కారణంతో వ్యాపారులు పత్తి ధరను అమాంతంగా తగ్గించేస్తున్నారు. దీంతో క్వింటాళులకు రూ.300ల నుంచి రూ.500ల వరకు రైతులు తక్కువగా విక్రయిస్తూ, తీవ్రంగా నష్టపోతున్నారు. పెట్టుబడు సమయంలో విత్తనాలు,ఫెర్టిలైజర్‌లు ఇచ్చిన వ్యాపారులు, వారికే పత్తిని విక్రయించాలనే డిమాండ్ పెడుతున్నారు. ఒక వేళ వారికే విక్రయిస్తే తక్కువ ధరకు కొనుగోళు చేయడంతో పాటు తరుగు పేరిట రైతులను దోపిడికి పాల్పడుతున్నారు. అయిన రైతులు చేసేది ఏమిలేక ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది. ఎలాంటి నిబంధనలు, కోతలు విధించకుండా సీసీఐ పత్తిని కొనుగోళు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



# 15 రోజుల్లోగా సిఎంఆర్ డెలివరీ లక్ష్యం పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి..




సిఎంఆర్ డెలివరీ వేగవంతం, భూసంబంధిత ఫిర్యాదుల పరిష్కారం, ఓటు నమోదు దరఖాస్తుల పరిష్కారం సహ వలు అంశాలపై ఆర్‌డిఓలు, తహసీల్దార్‌లకు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఐడిఓసి నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని తహసీల్దార్‌లు అన్ని రైస్‌మిల్లులు రన్ అయ్యేలా మానిటర్ చేయలన్నారు. సిఎంఆర్ రోజూ వారి టార్గెట్ నిర్దేశించుకుని టార్గెట్ పూర్తి చేయలన్నారు. తహసీల్దార్‌లు ప్రత్యేక దృష్టి సారించి లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం దరణి, ఇతర భూ సంబంధిత సమస్యలపై సమీక్ష నిర్వహించారు. హైకోర్టు, ఇతర న్యాయస్థానాల పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. కోర్ట్ ఆర్డర్ ప్రకారం టైమ్‌లైన్‌లో ఆర్జీలను పరిష్కరించాలన్నారు. తహసీల్దార్‌లు అందరు భూ సంబంధిత ఫిర్యాదుల పరిష్కారం కోసం వారం రోజుల్లోగా పూర్తి చేయలన్నారు. మ్యుటేషన్, సక్షేమన్ మినహా మిగతా దరఖాస్తులు పెండింగ్ ఉండవద్దన్నారు. అలాగే మీసేవ సర్వీసెస్ పెండింగ్‌పై కలెక్టర్ సమీక్ష జరిపారు. మండలాలలో కుల, ఆదాయ, సర్టిఫికేట్, తదితర సర్టిఫికేట్‌లు పెండింగ్ లేకుండ రోజు వారిగా క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. త్వరలో పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా పారం 6,7,8 దరఖాస్తుల పరిష్కారంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఓటరు జాబితాలో డబుల్, డూప్లికేట్, డెత్ ఓటర్లు లేకుండ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అర్హులైన యువతను ఓటర్లుగా నమోదు చేయించాలన్నారు. ఓటు నమోదకు అర్హత గల పూర్వ విద్యార్థుల వివరాలను పాఠశాలల నుంచి తీసుకుని వారిలో ఎవరికైనా ఓటు హక్కు లేకుంటే వారిని వెంటనే నమోదు చేసుకునేలా చూడలన్నారు. ఈ నెల 22 తరువాత బిఎల్ఓ నుంచి తమ బూత్ పరిధిలో డూప్లికేట్ ఓటరులు లేరనే సర్టిఫికేట్ తీసుకోనున్నందున అర్హత గల ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదుకు ఆరోగ్యకర ఓటరు జాబితా తయారీకి ఓటు హక్కు, నమోదు కోసం తహసీల్దార్‌లు బిఎల్ఓలు, పంచాయితీ కార్యదర్శులు, అంగన్‌వాడి సూపర్‌వైజర్‌లతో సమావేశం నిర్వహించాలని సూచించారు. దరణి పెండింగ్ అర్జీలను వచ్చే శనివారంలోగా పరిష్కరించాలని సంబంధిత రిపోర్ట్‌ను అందజేయాలని తహసీల్దార్‌లను కలెక్టర్ ఆదేశించారు. శనివారం సాయంత్రం కల్లా ఏ మండలాలలో అతి ఎక్కువ దరణి పెండింగ్ అర్జీలు ఉంటే సంబంధిత టాప్3 మండలాల తహసీల్దార్‌లు సోమవారం కలెక్టరేట్‌కు వచ్చి క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ఖీమ్యానాయక్, పూజారి గౌతమి, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ బి గంగయ్య పాల్గొన్నారు.

# మెడికల్ బోర్డు అన్‌ఫిట్ కోసం మోసగాళ్లను నమ్మకండి

మొదటి పేజీ తరువాయి..

అనారోగ్యంతో బాధ పడుతున్న కార్మికులందరినీ సింగరేణి సంస్థ నిర్వహించే మెడికల్ బోర్డులో నిపుణులైన వైద్యులు పరీక్షించి, అన్‌ఫిట్ చేయడం జరుగుతుందని అన్నారు. అన్‌ఫిట్ అయిన వారి స్థానంలో కారుణ్య నియామకాలను వెంటనే చేపడుతున్నామని తెలిపారు. ఎవరైనా మోసగాళ్లు మాయ మాటలు చెప్పి తాము అన్‌ఫిట్ చేస్తామని చెబితే ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మొద్దని, అలాంటి వారి పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని కార్మికులకు సూచించారు. కార్మికులను వంచిస్తున్న ఇటువంటిమోసగాళ్ల సమాచారాన్ని విజిలెన్స్ విభాగం దృష్టికి తీసుకొస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఇలాంటి మోసగాళ్లపై నిఘా పెట్టాల్సిందిగా పోలీసు శాఖను కూడా అప్రమత్తం చేయడం జరిగిందని పేర్కొన్నారు. మెడికల్ బోర్డు పూర్తి పారదర్శకంగా జరుగుతోందని, ఇప్పటికే సుమారు 16వేల మంది వారసులకు ఉద్యోగాలు కూడా కల్పించడం జరిగిందని అన్నారు.



## డా.బిఆర్ అంబేద్కర్, ఛత్రపతి శివాజీ,
# బతుకమ్మ విగ్రహాలు ఆవిష్కరణ




మొదటి పేజీ తరువాయి..

**బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపి బండి సంజయ్**

**కొడిమ్యాల,ప్రభాతవార్త :** కొడిమ్యాల మండలం డబ్బు తిమ్మయ్యపల్లి గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం,ఛత్రపతి శివాజీ,బతుకమ్మ విగ్రహాలు బుధవారం సర్పంచ్ డబ్బు రాధగౌతమ్‌రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంజయ్‌కుమార్‌కు గ్రామసర్పంచ్ డబ్బు రాధ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ మహనీయుల విగ్రహాలు ఆవిష్కరించడం చాలా సంతోషదాయకమని అన్నారు. సర్పంచ్ రాధగౌతమ్‌రెడ్డి,గ్రామస్తులు సహకారంతో గ్రామంలో విగ్రహాలు ఆవిష్కరించడం అభినందనీయమని అన్నారు. ఈనెల 22 నాడు అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామ కూడలి లోని గోడకు స్వయంగా బండి సంజయ్‌కుమార్,కమలం పువ్వు గుర్తు నరేంద్ర మోడీ పేరు రాయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు డబ్బు జగన్మోహన్‌రెడ్డి,మాజీసర్పంచ్ డబ్బు లక్ష్మారెడ్డి,కోనపురం సర్పంచ్ స్వామి రెడ్డి,బిజెపి మండల అధ్యక్షుడు రేకులపల్లి రవీందర్ రెడ్డి,బిజెపి కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శులు అన్నాడి జలపతిరెడ్డి,వడ్లకొండ బుచ్చిరాములు,బిజెపి నాయకులు నాంపెల్లి రాజేశం,అంకం పద్మ,రామచంద్రరావు,నరసింహారెడ్డి,మల్లేష్ యాదవ్,భోగ రాకేష్, మహేందర్, శేఖర్, మహేష్,కుల సంఘాల నాయకులు, యువకులు, మహిళలు, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# రైతులతో కలిసి వరి నాట్లు వేసిన జిల్లా కలెక్టర్

మొదటి పేజీ తరువాయి..



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** నారు మడి నుంచి పంట అమ్మకం వరకు ప్రతి దశలో రైతుకు అండగా ఉంటూ అవసరమైన సలహాలు, సూచనలు అందజేసి, రైతు లాభదాయక సాగు చేసే దిశగా అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి మున్సిపాలిటీ శివారులోని చందపల్లిలో వరి నాట్లు వేస్తున్న రైతుల పొలాలను పరిశీలించి, సాగు పద్ధతులను, పంటలో వచ్చే లాభం, సాగులో ఎదురవుతున్న ఇబ్బందులు, తదితర అంశాలపై కలెక్టర్ రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ వ్యవసాయంలో నారుమడి దగ్గర నుంచి రైతులు పంట కోసం అమ్మకం చేసే వరకు ప్రతి దశలో రైతులకు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన సలహాలు, సూచనలు అందజేస్తూ అధిక లాభం పొందే విధంగా సంబంధిత అధికారులు పని చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ రైతులతో కలిసి పొలంలో వరి నాట్లు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయాధికారి ఆదిరెడ్డి, పెద్దపల్లి మండల వ్యవసాయాధికారి అలివేణి, క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి వినయ్, రైతులు తదితరులున్నారు.



# రోడ్లపైనే బోర్డింగ్ లు, హోర్డింగ్‌లు.. ఫ్లై ఓవర్ బ్రిడ్జీ క్రింద షాపులు.. పార్కింగ్ కు ఇబ్బందులు

**- పట్టింపు లేక చోద్యం చూస్తున్న అధికారులు**



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట మున్సిపాలిటి పరిధిలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జీకి ఇరువైపులా ఉన్న రోడ్లు అసలే ఇరుకుగా ఉన్నాయి. పలు రకాల వ్యాపారాలు నిర్వహిస్తున్న దుకాణ యజమానులు ఇరుకుగా ఉన్న రోడ్లపైనే తమ వ్యాపారాలకు సంబంధించిన ప్రకటనల హోర్డింగ్ లు, బోర్డింగ్ లు షాపులకు సంబంధించిన వస్తువులను రోడ్లపైన పెట్టడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. ప్రమాదాలు సైతం జరుగుతున్నాయి. దుకాణాల ముందు రోడ్లపైనే వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. ఫ్లై ఓవర్ నిర్మాణంతో ఇరువైపులా ఉన్న రోడ్లు ఇరుకుగా మారాయి. దుకాణాల ముందు పార్కింగ్ కోసం స్థలం లేకుండా పోయింది. ఫ్లైఓవర్ బ్రిడ్జీ క్రింద డబ్బాలు వేసుకుని షాపులు నిర్వహిస్తుండడంతో వాహనాలు పార్కింగ్ చేసుకోవడానికి ఖాళీ స్థలం లేకుండా పోయింది. ఇదంతా జరుగుతున్న మున్సిపల్ పాలకవర్గం కానీ మున్సిపల్ అధికారులు కానీ పోలీస్ శాఖ అధికారులు కానీ పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారని పట్టణ ప్రజలు వాపోతున్నారు. ప్రమాదాలు జరిగి ప్రజల ప్రాణాలు పోతే దానికి బాధ్యత ఎవరు వహిస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం కాదని, అలా జరగకుండా చర్యలు తీసుకోవడం పాలకవర్గం అధికారుల కనీస బాధ్యత అని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రోడ్లకు ఇరువైపులా ఉన్న దుకాణాల ముందు, రోడ్లపైన పెట్టిన హోర్డింగ్‌లు, బోర్డింగ్ లు వస్తువులను తొలగించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# బార్లను తలపిస్తున్న మద్యం సిట్టింగ్‌లు.. పట్టించుకోని అధికారులు.. ప్రభుత్వ ఆదాయానికి గండి



**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలంలో మద్యం షాప్ ల వెనుక మద్యం సిట్టింగులు బార్లను తలపించే విధంగా కొనసాగుతున్న అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన మద్యం వేలంపాటలో వీణవంక మండలంలోని చల్లూరు గ్రామంలో రెండు దుకాణాలు, వీణవంక మండల కేంద్రానికి రెండు దుకాణాలు మంజూరు కాగా ఆ నాలుగు షాపులలో చల్లూరులో శాంతి మద్యం దుకాణం, వీణవంకలో రేణుక ఎల్లమ్మ తల్లి మద్యం షాప్ యజమానులు రూం పర్మిట్ తీసుకుని వారు మద్యం దుకాణాల వెనుక భాగంలో నిబంధనలకు బార్లను తలపించే విధంగా కొనసాగిస్తున్నారు. వీటిపై పర్యవేక్షించే ఎక్సైజ్, టాస్క్ ఫోర్స్ అధికారులు నెల నెల మామూళ్ళు దండుకొని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. పర్మిట్ మాత్రం షాప్ ముందు నిలబడి తాగవల్సి ఉంటుంది. కానీ నిబంధనలకు విరుద్ధంగా సిట్టింగ్‌లు కొనసాగిస్తున్న దుకాణాలపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఆలయాల్లో దొంగల భీభత్సం... బంగారు, వెండి అభరణాల చోరీ





**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** మెట్‌పల్లి మండలంలోన ఇమూడు గ్రామాల్లోని పలు ఆలయాల్లో మంగళవారం అర్ధరాత్రి దొంగలు భీభత్సం సృష్టించి బంగారు, వెండి అభరణాల చోరీ చేశారు. గ్రామస్థుల కథనం ప్రకారం...తాళాలు వేసిన ఆలయాలను లక్ష్యంగా చేసుకుని దొంగలు చేతివాటం ప్రదర్శించారాని...మండలంలోని జగ్గాసాగర్ పెద్దమ్మ ఆలయం, రామాలయం, గంగమ్మ ఆలయాలలో తులం బంగారం, వెండి అభరణాలు, హుండిలను, రామలచ్చక్కపేట శివాలయం హుండి, ఆత్మనగర్ గ్రామాల్లోని హనుమాన్, మల్లన్న ఆలయాలలోని సుమారు 50తులాల వెండి అభరణాలు, హుండీలను పగలగొట్టి నగదు ఎత్తికెళ్ళినట్లు గ్రామస్థులు తెలిపారు. బుధవారం ఆలయం తలుపులు తెరిచి ఉండడంతో ప్రజాప్రతినిధులు పోలీసులకు సమాచారం అందజేశారు. దీంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి జిల్లా కేంద్రం నుండి క్లూస్ టీంతో గ్రామాల శివారులలో పడేసిన హుండీలపై, ఆలయాల్లో తలుపులపై దొంగల వేలిముద్రలు, వివరాలు సేకరించారు.

# 33వ డివిజన్‌లో సమస్యలపై జిఎంకు వినతి

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని ఓసిపి 5 ప్రభావిత 33వ డివిజన్‌లో ప్రజలు, కార్మిక కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిఎం చింతల శ్రీనివాస్‌కు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ బుధవారం వినతి పత్రాన్ని సమర్పించారు. 33వ డివిజన్‌లోని సింగరేణి క్వార్టర్ల వెనుకాల నూతన రోడ్లు, ఒక మంచినీటి బోరింగ్ ఏర్పాటు చేయాలని, సెక్టార్ 3 కమ్యూనిటీ హాల్‌ను మరమ్మత్తులు చేయాలని ఈ వినతి ద్వారా కోరారు. అదేవిధంగా త్వరితగితన వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, సిసి కెమరాలు, సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలని, డివిజన్ ప్రజల ఆరోగ్య రిత్యా హెల్త్ క్యాంప్‌లు మూడు నెలలకోసారి ఏర్పాటు చేయాలని కోరామని అన్నారు. దీనికి జిఎం సానుకూలంగా స్పందించారని మద్దెల దినేష్ తెలిపారు.



# సుద్దాలలో రైస్ మిల్ సీజ్

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** మండలంలోని సుద్దాల గ్రామంలో రైస్ మిల్లును అధికారులు సీజ్ చేశారు. వివరాల్లోకి వెళ్తే... సుద్దాల గ్రామంలో సాయి వెంకటేశ్వర రైస్ మిల్ నుంచి వ్యర్థ పదార్థాలు తమ పొలంలోకి వచ్చి పంట దిగుబడి రాక నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలు సార్లు రైస్ మిల్ యాజమాన్యానికి పక్కనే ఉన్న పంట పొలాల రైతులు తెలపడంతో యాజమాన్యం పట్టించుకోలేదు. దీంతో రైతులు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులకు ఫిర్యాదు చేయగా, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు సుద్దాలలోని రైస్ మిల్ సంఘటన స్థలానికి చేరుకొని, పరిశీలించి, విద్యుత్ శాఖ అధికారులకు సిఫార్సు చేసి, నోటీసులు అందించి, రైస్ మిల్లును సీజ్ చేశారు.



## నేరాలు-దారుణాలు

# హోటల్‌లలోనాణ్యత ప్రమాణాలు పాటించకపోతే చర్యలు తప్పవు

**- జిల్లా ఫుడ్ ఇన్స్‌పెక్టర్ అనూష**



**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** హోటల్‌లు, రెస్టారెంట్‌లలో నాణ్యత ప్రమాణాలను పాటించకపోతే చర్యలు తప్పవని, ఆహార పదార్ధాలు తయారీ, విక్రయాలు చేసే వారు తప్పకుండా నాణ్యత పాటించాలని జిల్లా ఫుడ్ ఇన్స్ పెక్టర్ అనూష పేర్కొన్నారు. మెట్‌పల్లి పట్టణంలోని అర్‌బి రెస్టారెండట్‌లో బుధవారం ఫుడ్ ఇన్స్ పెక్టర్ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల ఆర్‌బి రెస్టారెంట్‌లో నాసిరకం పదార్థాలతో ఆహారం తయారు చేయడాన్ని మెట్‌పల్లి మున్సిపల్ కమీషనర్ గుర్తించి నిర్వహకులకు జరిమానా విధించడం జరిగిందన్నారు. అట్టి విషయంపై రెస్టారెంట్‌ను పరిశీలించడం జరిగిందన్నారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ఆహార పదార్థాలను తయారు చేయాలని నిర్వహకులకు సూచించినట్లు ఆమె తెలిపారు. కాగా...మున్సిపల్ అధికారులకు ఎలాంటి సమాచారం లేకుండా జిల్లా అధికారి తనిఖీలు చేయడం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.

# సెంట్రల్ యూనివర్శిటీ విద్యార్థి వేముల రోహిత్ 8వ వర్ధంతి



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సిపిఐఎంఎల్ ప్రజా పంథా, పిడిఎస్‌యు, ఐఎఫ్‌టియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సెంట్రల్ యూనివర్శిటీ పిహెచ్‌డి స్కాలర్ వేముల రోహిత్ 8వ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేముల రోహిత్ చిత్ర పటానికి నివాళి అర్పించారు. అనంతరం నాయకులు జూపాక శ్రీనివాస్, తోకల రమేష్, క్రాంతి కుమార్, పులిపాక రాజ్‌కుమార్‌లు మాట్లాడారు. యూనివర్శిటీ స్థాయిలోనే కుల వివక్షత ఎదుర్కొంటూ మనువాద చేతులలో ఆత్మహత్యకు గురై ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్న నేటికీ కులం, మతం పేరు తోటి రాజకీయ నాయకులు ప్రజలను విభజిస్తూ ఓట్లు ఆడుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా కుల మత రాజకీయాలపైన ప్రజాస్వామ్య వాదులు, విద్యార్థి యువజన సంఘాల నాయకులు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐఎంఎల్ ప్రజా పంథా జిల్లా నాయకులు గుమ్మడి వెంకన్న, వేముల లక్ష్మణ్, గుండ్ల మల్లికార్జున్, సనవాజ్, సల్మాన్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేత కుటుంబాన్ని పరామర్శించిన జనతాదళ్ (సెక్యూలర్ పార్టీ జెడిఎస్) నేత

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సొల్లుబాబు తల్లి సాయమ్మ వారం రోజుల క్రితం మృతి చెందడంతో బుధవారం సొల్లుబాబును జనతదళ్ (సెక్యూలర్) జెడిఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి పరామర్శించారు. ఇలాంటి సమయంలో మనోధైర్యంతో ఉండి కుటుంబసభ్యులకు బాసటగా నిలవాలని వాసు సొల్లుబాబును ఓదార్చారు. బిసి సీనియర్ నాయకులు సంధ్యల వెంకన్నలతో పాటు పలువురు బాబు తల్లి మరణం అత్యంత భాదకరమని, వారి కుటుంబసభ్యులకు సంతాపం తెలిపారు.



# వసుంధర మహిళ మండలి వీఓ మీటింగ్

రాయికల్, ప్రభాతవార్త



మండలంలోని ఇటిక్యాల్ గ్రామంలో వసుంధర మహిళ మండలి ఆధ్వర్యంలో వీఓ సమావేశం, మహిళా సాధికారత బృందం సభ్యులు మహిళలకు అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. మహిళలకరి మిషన్ శక్తి స్కీం, మహిళా సాధికారత, 181-సఖి, 1098చైల్డ్ హెల్ఫ్‌లైన్, పలు హెల్ఫ్‌లైన్‌పై వివరించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ సేవలు సద్వినియోగం చేసుకోవాలని 60సంవత్సరాలు దాటిన వయోవృద్ధులకు పెన్షన్ రాకపోయినా, ఇంట్లో పిల్లలు, తల్లిదండ్రులకు బాగా చూసుకోకపోయినా 14567నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. వికలాంగుల పెన్షన్, సదరం స ర్టిఫికేట్ల కోసం, ట్రైసైకిల్స్‌ల కోసం దరఖాస్తులు చేసుకోవాలన్నా 155326హెల్ఫ్ లైన్ నెంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. అనంతరం బేటి బచావో బేటి పడావో, సుకన్య సమృద్ధి యోజన, బాల్య వివాహాల వల్ల వచ్చే నష్టాలపై క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత జెండర్ స్పెషలిస్ట్ గౌతమి, ఫైనాన్షియల్ లిటరసీ హేమశ్రీ, సఖి లీగల్ అడ్వైజర్ లావణ్య, వర్కర్ శారధ, ఎస్‌హెచ్‌జీ అధ్యక్షురాలు రాధ, సభ్యులు లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## పద్మావతి స్లమ్ సమాఖ్య సభ్యులకు జ్యూట్ బ్యాగ్‌ల పంపిణీ

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని 33 వార్డులో పద్మావతి సమాఖ్యలోని 26సంఘాల సభ్యులకు జ్యూట్ బ్యాగుల పంపిణీ కార్యక్రమం బుధవార నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ రాజేశ్వర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల రాబోయే కాలంలో మానవ మనుగడకే ప్రమాదమని, ప్లాస్టిక్ వాడకం వల్ల ప్రజలు క్యాన్సర్‌తో పాటూ పలు రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు. కోరుట్లను ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా చేయడానికి ప్రజలంతా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రుద్ర సుజాతశ్రీనివాస్, ఇంచార్జ్ టీఎంసీ సంధ్య, సీఓ శివ, ఆర్‌పీ రజినీ, మహిళా సంఘ అధ్యక్షురాళ్లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలో ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందిన కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పరామర్శించారు. పట్టణానిక చెందిన ఎంబేరి సత్యనారాయణ, మామిడిపల్లి శ్రీనివాస్ మాతృమూర్తిలు ఇటీవల మరణించారు. వారి కుటుంబాలను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం, సత్యనారాయణ, విజయ్ తదితరులున్నారు.

## స్వచ్ఛ తీర్థప్రచారం

కోరుట్ల, ప్రభాతవార్త



స్వచ్ఛ భారత్ మిషన్ ప్రవేశపెట్టిన స్వచ్ఛ తీర్థప్రచారం జనవరి 14నుండి జనవరి 21వరకు కొనసాగే కార్యక్రమంలో భాగంగా దేశంలో ఉన్న పుణ్యక్షేత్రాలు, దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు శుభ్రపరుచుకోవాలని పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా పట్టణంలోని ఎకీన్‌పూర్‌లోని సాయిబాబా మందిరాన్ని కోరుట్లకు చెందిన యూత్ సభ్యులు, యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మందిరాన్ని శుభ్రపరిచారు.

## నేషనల్ హైవే బైపాస్ రోడ్ రద్దు చేయాలని వినతి

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల -యెఖీన్‌పూర్ గ్రామ పరిధిలో నేషనల్ హైవే బైపాస్ రోడ్‌ను రద్దు చేయాలని కోరుతూ భూనిర్వాసితులు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా 5, 6వ వార్డు ప్రజలు మాట్లాడుతూ అట్టి బైపాస్ రోడ్డుతో భూములు నష్టపోతున్నామని, రద్దు చేయని యెడల కోల్పోతున్న భూములకు రిజిస్ట్రేషన్ మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం చెలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూనిర్వాసితులు మిట్లపల్లి తిరుపతిరెడ్డి, మహిపాల్‌రెడ్డి, రాఘవరెడ్డి, గంగారెడ్డి, మల్లేశం, సురేష్, నర్సారెడ్డి, లక్ష్మారెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మై ఫిట్ క్లబ్ జిమ్ ప్రారంభం

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని మెట్‌పల్లి రోడ్‌లో మహిళల కోసం ఏర్పాటు చేసిన మై ఫిట్ క్లబ్ జిమ్‌ను ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ క్రీడాకారణి గొట్టెముక్కుల శారద బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాల చెందిన వారికి బెంచి ప్రస్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 62మంది క్రీడాకారులు పాల్గొనగా, బాడీ వెయిట్, వివిధ క్యాటగిరీలలో ప్రతిభ కనబర్చిన విజేతలు ముబిన్, శ్రీకాంత్, నుమన్‌అలీ, దినేష్, వినయ్‌బాబు, సోహెబ్, సాబద్, ప్రణయ్, అబ్దుల్లాఖాన్, భీమన్న, రమణలకు క్లబ్ నిర్వాహకుడు ఉరుమడ్ల చరణ్ ఆధ్వర్యంలో పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎడ్ల నాగరాజు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, రమణ, వినీ, మనీ, భీమన్న, షంశు, అరవింద్, ముఖేష్, శ్రీను, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.



# కోరుట్ల వార్త



## తొమ్మిదవ ప్యాకేజీ పేరిట ప్రజాధనం దుర్వినియోగం

### బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



తొమ్మిదవ ప్యాకేజీకి కింద నర్మాల ఎగువమానేరు ప్రాజెక్టుకు నీళ్ల తీసుకవస్తానని చెప్పి గత ప్రభుత్వ మంత్రి కెటిఆర్ కేవలం కాంట్రాక్టర్‌కు లబ్ది చేకూర్చేందుకు ప్రజాధనం దుర్వినియోగం చేసి ప్రాంత రైతులు, ప్రజలను మోసం చేశారని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి ఆరోపించారు. బుధవారం గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు జలాశయ నీటిమట్టాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మూడు టీఎంసీల సామర్థ్యం గల ఎగువ మానేరు ప్రాజెక్టు నందు కేవలం 1 టీఎంసీ నీరు మాత్రమే నిల్వఉండి, ప్రాంత రైతులను సరిపడేంత నీరు లేదని చివరి దశలో పంటలు ఎండిపోయే ప్రమాదముందన్నారు. 9వ ప్యాకేజీ పేరిట రైతులను మోసం చేసిన కెటిఆర్ రైతులకు క్షేమాపన చెప్పి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మల్లన్నసాగర్ నుండి కూడేల్లి వాగు ద్వారా ఒక్క టీఎంసీ నీటిని ప్రాజెక్టులోకి విడుదల చేసి ప్రాంత రైతులను ఆదుకోవాలని కోరారు. లేని పక్షంలో బీజేపీ పార్టీ రైతులతో కలిసి నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంట అశోక్, జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, నాయకులు పత్తి స్వామిరాజు, రాజుగౌడ్, నాగరాజుగౌడ్, ఎల్లం, రమేష్, విగ్నేష్, మల్లేష్ యాదవ్, స్వామిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎల్ఐసి ఎఓఐ సభ విజయవంతం

### కార్యవర్గంలో ఏకగ్రీవంగా ఎన్నిక

### అధ్యక్షులుగా ఆమందు రాజ్‌కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :




సిఐటియు అనుబంధ అయిన ఎల్ఐసి ఎజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా జగిత్యాల బ్రాంచ్ సభ బుధవారం జగిత్యాలలోని వాసవి గార్డెన్స్‌లో విజయవంతంగా జరిగింది. ఈ సభ అనంతరం జగిత్యాల బ్రాంచ్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా ఆమందు రాజ్‌కుమార్,ప్రధాన కార్యదర్శిగా రేగొండ లక్ష్మికాంతం, కోశాధికారిగా మహంకాళి ప్రభాకర్‌లు ఎన్నికయ్యారు.ఉపాధ్యాక్షులుగా చుక్క గంగారెడ్డి,రౌతు నర్సయ్య,తాటిపర్తి రాజరెడ్డిలు సహాయ కార్యదర్శులుగా నిజాం నాగరాజు,వీరబత్తిని శ్రీనివాస్,శీలం అరుణశ్రీ,గొల్లపల్లి రాజేశం, ముల్క సతీష్,పుల్కం జలపతిలు,కార్యవర్గ సభ్యులుగా ఆది రమామల్లేశం ,తాటికొండ వినయ్,ఆడేపు సురేష్,భారతపు శ్రీనివాస్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. లీగల్ అడ్వైజర్‌గా యం.శ్రీనివాస్,చీఫ్ అడ్వైజర్‌గా ఏనుగు గంగారెడ్డి,అడ్వైజర్‌గా జల్ద అశోక్‌లు ఎన్నికయ్యారు. ఎల్ఐసి ఎవోఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు కుమార్,రాష్ట్ర కోశాధికారి కొత్తపల్లి రామ్‌నర్సయ్య,రాష్ట్ర నాయకులు మోగిలిచర్ల భద్రయ్య,కరీంనగర్ డివిజన్ కన్వీనర్ పాల మాకుల రాజా బాబురెడ్డి,నాయకులు గాదాసు శ్రీనివాస్, ముక్త శ్రీనివాస్, వరంగల్ డివిజన్ అధ్యక్షుడు తాళ్లూరి శ్రీనివాస్‌రావు, మంచిర్యాల బ్రాంచ్ కార్యదర్శి గంగాధరి తిరుపతి, కోశాధికారి కె.మహేష్ నాయకులు కుమారస్వామి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

జగిత్యాల వార్త

# జైశ్రీరామ్ అయోధ్య రామమందిరంలోని బాల రాముని ప్రతిష్ఠాపన పురస్కరించుకొని జగిత్యాల పట్టణంలో రామ దీక్షలు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల పట్టణంలో బుధవారం శ్రీరామ సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని పురాతనమైన హరిహర దేవాలయంలో రామదీక్షలు స్వీకరించిన రామభక్తులు ఈ సందర్భంగా శ్రీరామ సేవా సమితి అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ అయోధ్యలో బాల రాముని యొక్క ప్రతిష్ట ప్రాముఖ్యతను రాముని యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ వారి యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ వారి యొక్క దీవెనలకు అందరూ ఆశీస్సులు ఉండాలని ఈ దీక్ష యావత్ భారత దేశంలో అందరూ హిందూ బంధవు లందరూ స్వీకరించాలని అయోధ్య వచ్చి ఈ దీక్ష విరమించుకొనేట్టుగా తయారు చేయాలనే సంకల్పంతో రామ దీక్షలు జగిత్యాలలో



ప్రారంభించారు. అదే విధంగా రాముడు ఆనాడు తండ్రి మాట జవదాటలేదని మంచిరాజుగా తన గొప్పతనాన్ని వివరించారు. దీక్షాపరులు మామిడాల రాములు,గాజోజు సంతోష్ మామిడాల రాజగోపాల్,ముష్కరి ప్రశాంత్, ఎదురుగాట్ల పరందాము,బిట్టు హిందూ బంధువులు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మార్కెటింగ్ డైరెక్టర్‌ను కలిసిన

### ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ,మ్యాంగో ట్రేడర్లు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల చల్‌గల్ మార్కెట్‌ను నిరంతరం అందుబాటులో ఉండే విధంగా ఉండాలని మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మిబాయిను కార్యాలయంలో కలిసి వినతిపత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,ఎమ్మెల్సీ ఎల్.రమణ.మార్కెట్ అభివృద్ధికి మంజూరు అయిన 1 కోటీ 70 లక్షలు టెండర్ ప్రక్రియ పూర్తి కావడం జరిగింది.1 కోటి రూపాయలు ముదోల్ మార్కెట్ నుండి లోన్‌గా తీసుకోగా వాటిని మార్కెట్ అభివృద్ధికి కేటాయించాలని,మ్యాంగో ట్రేడర్స్‌లు ప్రతి సంవత్సరం పొడవునా వివిధ పండ్ల మార్కెట్‌లు నిర్వహించే విధంగా ప్రభుత్వం కేటాయించిన 10 ఎకరాల్లో తాత్కాలిక షెడ్లు అద్దె ప్రాతిపదికన ఏర్పాటు చేసుకునే విధంగా అవకాశం కల్పించాలని మార్కెటింగ్ డైరెక్టర్‌ను కోరిన ఎమ్మెల్సీ ఎల్.రమణ,ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ గోలి శ్రీనివాస్,ఇంచార్జీ ఎంపిపి రాజేంద్ర ప్రసాద్,నాయకులు సమిండ్ల శ్రీనివాస్,మ్యాంగో అసోసియేషన్ అధ్యక్షుడు మోయిన్,మాజీ అధ్యక్షుడు మంజూర్,రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## వాట్సాప్ గ్రూప్ మిత్రుల సాయం

### రూ.33 వేలు విరాళాలు

*ధర్మపురి,ప్రభాతవార్త :*

అనారోగ్యంతో నిరుపేద వృద్ధురాలు మరణించగా మృతురాలు అంత్యక్రియలు ఇతర ఖర్చుల కోసం వాట్సాప్ గ్రూప్ మిత్రులు స్పందించి రూ.33,300 సాయం అందించారు.వివరాలు ఇలా ఉన్నాయి.ధర్మపురి మండలం దమ్మన్నపేట్ గ్రామానికి చెందిన బొక్కల బక్కవ్వ అనారోగ్యంతో 2 రోజుల క్రితం మరణించింది.మృతురాలి కుటుంబ సభ్యులు నిరుపేదలు కావడంతో అంత్యక్రియలకు సైతం డబ్బులు లేని సిటీ ఏర్పడింది.దాంతో అదే గ్రామానికి చెందిన యువకుడు అల్లకొండ భూనేష్ 2 రోజుల క్రితం స్థానిక వాట్సాప్ గ్రూప్‌లో పోస్ట్ చేశాడు.దాంతో గ్రామానికి చెందిన కొందరు దాతలు స్పందించి రూ.30,300 విరాళాలు అందించారు.అలాగే మరో ఇద్దరు దాతలు 25 కిలోలు బియ్యంతో పాటు ఇతర సామాగ్రిని అందించారు.ఇట్టి విరాళాలను దాతలు మంగళవారం మృతురాలు ఇంటికి వెళ్లి అందించారు.



## అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలి

### బీఎల్‌టీయు రాష్ట్ర అధ్యక్షులు సిద్దిరాములు

### డబుల్ ఇండ్లపై తహసీల్దార్‌కు వినతి

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



అర్హులైన వారిని గుర్తించి డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలని ఈ నెల 25లోపు అవకతవకలు జరిగిన డబుల్ బెడ్‌రూం ఇండ్లపై సర్వే నిర్వహించి అర్హులకు న్యాయం చేయాలని, లేని పక్షంలో 27 నుండి ప్రత్యక్ష పోరాటం చేపడుతామని తెలంగాణ మహుళ జన బీడీ కార్మిక సంఘం అధ్యక్షులు ఎస్ సిద్ధిరాములు హెచ్చరించారు. బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలో అర్హులైన అర్జీదారులతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 19 మందితో డబుల్ బెడ్‌రూం ఇండ్ల పోరాట కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ నన్వీనర్‌గా ముద్రకోళ్ల అంజనేయులు, సభ్యులుగా సోని, సయదా, పారహన్, భాగ్యలక్ష్మి, రేణ, గౌసియా, ఎల్లవ్వ, సౌందర్య, ప్రవీణ్, శ్రీనివాస్, నజీర్, మహేష్, నాగయ్య, సయ్యద్, సాహితి, వరలక్ష్మిలు సభ్యులుగా ఎన్నుకున్నారు. నూతన పోరాట కమిటీతో కలిసి డబుల్ బెడ్‌రూం అబ్ధిదారులను ఎంపిక చేసి జరిగిన అవకతవకతపై విచారణ జరిపి అర్హులకు న్యాయం చేయాలని కోరుతూ తహసీల్దార్ లగిశెట్టి భూపతికి వినతిపత్రం అందచేశారు. సమావేశంలో మాజీ జడ్పీటీసీ మల్లుగారి నర్సాగౌడ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మాదిగ జేపసీ ఆధ్వర్యంలో ఛలో ఢిల్లీ

### ఫిబ్రవరి1,2తేదీల్లో నిరసన,ధర్నా కార్యక్రమాలు

*అశ్వాపురం,జనవరి17,ప్రభాతవార్త.*

ఎస్సీ వర్గీకరణ మాదిగలకు 12శాతం రిజర్వేషన్ల సాధనకై మాదిగ జేపసీ వ్యవస్థాపకులు ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి నాయకత్వంలో ఫిబ్రవరి1,2తేదీలలో ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాదిగ జేపసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గద్దల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా ఎస్సీవర్గీకరణ మాదిగలకు 12శాతం రిజర్వేషన్ల సాధనకు పోరాటం చేస్తున్నప్పటికీ రాజకీయపార్టీలు మాదిగలను ఓటుబ్యాంకుగా ఉపయోగించుకుంటున్నాయే తప్ప ఎలాంటి పురోగతి సాధించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.బీజేపీ అధికారంలోకి వచ్చిన 100రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేపడతామని నమ్మబలికి ఇప్పుడు కమిటీలు వేస్తామనడం మాదిగ ఉద్యమాన్ని నీరు గార్చడమేనన్నారు.ప్రస్తుత శీతాకాల సమావేశాల్లో ఎస్సీవర్గీకరణ బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ యండిని కలిసిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ యండి కేశవులును వారి కార్యాలయం హైదరాబాద్‌లో కలిసి లక్ష్మిపూర్ గ్రామంలో సీడ్ ప్రాసెస్ యూనిట్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని,కరీంనగర్ సీడ్ ప్రాసెస్ సెంటర్‌ను మెడికల్ కాలేజికి కేటాయించడంతో అక్కడి యంత్ర సామాగ్రిని లక్ష్మిపూర్‌కు తరలిస్తామని గతంలో చెప్పడం జరిగింది అని,మిగితా పనులు కూడా త్వరితగతిన పూర్తి చేయడం వల్ల విత్తనశుద్ధి కర్మాగారం జగిత్యాల లక్ష్మిపూర్‌లో ఏర్పాటు జరుగుతుంది అని పనులు వేగంగా జరిగేలా చూడాలని కోరడం జరిగింది.ఎమ్మెల్యే వెంట ఎంపిపి రాజేంద్రప్రసాద్,మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,సమిండ్ల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## డిడిఎన్ అర్చక సంఘం అధ్యక్షులుగా పార్ధసారధిశర్మ

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*




దూప,దీప,నైవేధ్యం గంభీరావుపేట మండల అర్చక సంఘం అధ్యక్షులుగా గ్రామ పురోహితుడు రాచర్ల పార్ధసారధిశర్మ బుధవారం ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవశర్మ పిలుపుమేరకు రాష్ట్ర అధికార ప్రతినిధి వెగ్గశల సంతోష్‌శాస్త్రీ, రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జీ మరింగంటి కోండమాచారీ సమక్షంలో సమావేశమయి మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పంచరత్నాల మురళి, కార్యదర్శిగా పార్వర వెంటరమణచార్యులు, కోశాధికారిగా జంగం విద్యాసాగర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డిడిఎన్ నూతన అధ్యక్షులుగా ఎన్నికయిన పార్ధసారధిశర్మకు మాజీ సర్పంచ్ అక్కపల్లి బాలయ్య స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి గ్రామ కారోబారులు వినతి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి గ్రామ కారోబార్ ఉద్యోగస్తులు వారి సమస్యలపై వినతిపత్రం అందజేశారు.స్పందించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.



# అక్షయపాత్ర పొత్కపల్లి ఇసుక క్వారీ

**- ప్రభుత్వ మారినా ఆగని అక్రమ**

**ఇసుక దందా**



**ఓదెల,ప్రభాతవార్త :**

గత రెండు సంవత్సరాలుగా మానేరు నది అక్రమార్కులకు వరంగా మారింది. దోచుకున్నోళ్లకు దోచుకున్నంతగా ఇసుకాసురుల పంట పండింది. ప్రభుత్వం మారినా ఇసుక మాఫియా అక్రమాలు నిరాటంకంగా కొనసాగుతూనే ఉన్నాయి. పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని మడక,గ్రామ సమీపంలో గల పొత్కపల్లి 2 ఇసుక క్వారీని నేడు విలేకరుల బృందం సందర్శించగా విస్తుగొలిపే వాస్తవాలు బహిర్గతమయ్యాయి. ఇటీవల కరీంనగర్ జిల్లా కలెక్టర్ తమ జిల్లా పరిధిలోని 8 ఇసుక క్వారీలను రద్దు చేయగా పెద్దపల్లి జిల్లాలో మాత్రం ఇంకా నడుస్తుండడం వెనుక గల మతలబు ఏమిటాని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గత ప్రభుత్వం హయాంలో రైతుల జీవనోపాదులను దెబ్బతీస్తూ మానేరు నదిలో డీసిల్టేషన్ పేరుతో అక్రమంగా ఏర్పాటు చేసిన ఇసుక క్వారీలు ఇంకా కొనసాగుతున్నాయి.పొత్కపల్లి 2 స్టాక్ యార్డ్‌లో ఎప్పుడు చూసినా ఇసుక అంత ఎత్తున గుట్టలుగా పేరుకొని ఉంటుంది. ఒకవైపు ప్రతిరోజు వందలాది లారీలలో ఇసుక రవాణా జరుగుతున్నా అక్షయపాత్రలాగా అంతే మొత్తంలో ఇసుక నిల్వలు పేరుకొని పోవడం వెనుక కారణాలను విశ్లేషిస్తే ఆశ్చర్యకరమైన నిజాలు వెల్లడైనాయి. డీసిల్టేషన్ ఇసుక క్వారీలపై జాతీయ హరిత ట్రిబ్యునల్ లో పిటిషన్లు దాఖలు అయినాయి. ఎన్జీటి మద్యంతర ఉత్తర్వుల ద్వారా ఇసుక త్రవ్వకాలను,రవాణాను నిషేధించనప్పటికీ గత ప్రభుత్వం వాటిని బేఖాతరు చేస్తూ ఇసుక మాఫియాకు అండగా నిలవడంతో యదేచ్ఛగా ఇసుకాసురులు తమ అక్రమాలను కొనసాగిస్తున్నారు. మానేరు నది గర్భంలో ఇసుక త్రవ్వకాలను నిలిపివేశామని,కేవలం స్టాక్ యార్డులలో నిలువ చేసిన ఇసుకను మాత్రమే ప్రజా అవసరాల దృష్ట్యా రవాణా చేస్తున్నామని ఎన్జీటీలో నమ్మబలికిన టిఎస్ఎండిసీ అధికార యాంత్రాంగం కాంట్రాక్టర్లతో కుమ్మక్కై త్రవ్వకాలు, రవాణాలను యదేచ్ఛగా కొనసాగిస్తున్నాయి. రాత్రి వేళలో రహస్యంగా ఇసుకను తోడి స్టాక్ యార్డులు నింపుతూ ఎప్పుడు నిల్వలు తగ్గకుండా కాంట్రాక్టర్ జాగ్రత్త పడుతున్నారు. లెక్కల లోకి రాని అక్రమ ఇసుక రవాణాను కొనసాగిస్తూ కోట్లు దండుకుంటున్నారు. విలేకరులు సందర్శించిన సమయంలో క్వారీ వద్ద వందలాది లారీలు ఇసుక లోడింగ్ కోసం క్యూలో ఉన్నాయి. పొత్కపల్లి కనగర్తి,గుండ్లపల్లి క్వారీల వద్ద గల వేచి ఉండే లారీల సంఖ్యను లెక్కిస్తే కిలోమీటర్ల మేరకు నిలిచిపోయి ఉన్నాయి. జీరో దందాతో నడిచే ఇసుక లారీలు మాత్రం డైరెక్ట్‌గా క్వారీల్లోకి వెళ్లి ఇసుకను లోడ్ చేసుకొని వెళ్లిపోతున్నాయి. 35 టన్నుల పరిమాణం గల ఇసుకను మాత్రమే నింపుకోవడానికి ఒక లారీకి అనుమతి ఉండగా అంతకంటే మరెన్నో రెట్లు అధికంగా ఇసుకను లారీలలో నింపుకొని క్వారీ యజమానులకు అమ్యామ్యాలు సమర్పించుకొని ఓవర్ లోడింగ్ లతో లారీలు వెళుతున్నాయి. ఒక బకెట్ అనగా సుమారు మూడు టన్నుల ఇసుకను లారీలో అదనంగా నింపుతే 2000 రూపాయల చొప్పున క్వారీ యజమానులు చార్జీ చేస్తున్నారు. ప్రతి క్వారీలో తూకం యంత్రాలు,సీసీ కెమెరాలు విధిగా ఉండాలి,కానీ ఇవేమీ లేకుండానే ఇసుక యార్డులు నడుస్తున్నాయి. లోడింగ్,రవాణా ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల లోపు మాత్రమే జరగాలి.ఇసుక లారీలు ప్రయాణించే గ్రామీణ రోడ్ల మార్గాల వెంబడి దుమ్ము రేగకుండా నిత్యం రోడ్డుపై నీరు చల్లుతూ ఉండాలి.కానీ గత కొద్దిరోజులుగా అలాంటి జాడ లేకపోవడంతో రోడ్డు పక్క నివాసం గల ప్రజలు దుమ్ము ధూళితో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ నిబంధనలు ఇక్కడ క్వారీలలో సెలవు,నిబంధనలు విధిగా అమలు పరచాల్సిన టిఎస్ఎండిసి అధికార యంత్రాంగం మామూళ్ల మత్తులో మునిగి ఇసుకా సురులకు వత్తాసు పలుకుతున్నారు. ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే అభ్యర్థులు ఇసుక అక్రమాలపై సవాళ్ల ప్రతి సవాళ్లు విసురుకున్నారు. ప్రస్తుతం జిల్లాలో ఓదెల మండలం పరిధిలోని క్వారీలలో జరుగుతున్న అక్రమాలపై ఎవరు నోరు విప్పడం లేదని ప్రజలు వాపోతున్నారు. డీసిల్టేసన్ పేరిట మానేరులో కొనసాగుతున్న ఇసుక క్వారీలు పర్యావరణ చట్టాలకు విరుద్ధమని ఎన్జీటీలో ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేసిన పిటిషన్ దారుడు చిటికేసి సతీష్‌కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో కొనసాగుతున్న ఇసుక క్వారీలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఇప్పటికే రద్దు చేశారని ఆ దిశగా ఇక్కడ సైతం ఎమ్మెల్యే చొర తీసుకొని క్వారీలను రద్దు చేయించాలని సూచించారు. అంతేకాకుండా ఎన్జీటీలో విచారణలు ముగిసాయని అతి త్వరలో ఇసుక క్వారీలను రద్దు చేస్తూ సంచలన రాబోతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా టిఎస్ఎండిసి అధికారులు మామూళ్ల మత్తును వీడి నిబంధనలకు విరుద్ధంగా క్వారీలలో కొనసాగుతున్న వివిధ అక్రమాలపై స్పందిస్తూ చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేశారు.

## డోర్స్ అధ్యక్షులుగా జిల్లా రవాణా అధికారి కొండల్‌రావు



**సిరిసిల్ల, బ్యూరో, జనవరి 17, ప్రభాతవార్త:**

డోర్స్ అధ్యక్షులుగా జిల్లా రవాణా అధికారి వై కొండల్‌రావు ఎంపికయ్యారు. కోశాధికారిగా పిబి శ్రీనివాసచారి, జాయింట్ సెక్రటరీ బి. గంగయ్య, ప్రబార కార్యదర్శులు మామిండ్ల దశరథం, భాస్కర్, కార్యవర్గ సభ్యులు లక్ష్మిరాజం డీఆర్‌డీఓ నక్క శ్రీనివాస్, అదనపు డీఆర్‌డీఓ మదన్‌లు కలెక్టర్‌ను కలిశారు. డోర్స్ నూతన కార్యవర్గ సభ్యులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ప్రభుత్వ శాఖల అధికారుల మధ్య సమన్వయం పెంపొందిస్తూ ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.

## ఘనంగా భారత్ వికాస్ సంకల్ప్ యాత్ర

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు భారత్ వికాస సంకల్ప్ యాత్ర జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ చౌక్ సమీపంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, స్టేట్ బ్యాంక్ మేనేజర్ సోమ శేఖర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, మెప్మా టింఎసి మల్లీశ్వరిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి తెలియజేయాలని వారు పేర్కొన్నారు. పిఎమ్ఎస్‌వి అనిధి కార్యక్రమం ద్వారా ఇప్పటి వరకు 2014 మంది లోన్ తీసుకున్నారని, వారందరూ ఇన్సూరెన్స్ స్కీం ఉపయోగించుకున్నారని అన్నారు. భేటి బచావో.. భేటి పడావో వంటి కార్యక్రమాలు ఎన్నో ఉన్నాయని దానిని ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాలని అన్నారు. అనంతరం భారత్ వికాస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శిరీష, వైద్యులు అనిత, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, నోడల్ ఆఫీసర్ రవీందర్, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సదానందం, మహేష్, వార్డు ఆఫీసర్లతో పాటు సీఎల్ ఆర్పీలు జ్యోతి, మంజుల, ఆర్పీలు, పారిశుద్ధ్య కార్మికులు, వివిధ రంగాల కార్మికులు పలువురు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## పార్టీ పేరుతో ఓట్లు అడిగే దమ్ము బండి సంజయ్‌కి లేదు

**మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ముక్కెర సతీష్**



**మానకొండూర్, ప్రభాతవార్త :**

రాబోయే ఎన్నికల్లో బీజేపీ పార్టీ పేరుతో ఓట్లు అడుగే దమ్ము ధైర్యం కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కి లేదని మానకొండూర్ మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ముక్కెర సతీష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులను ఒక్కరిని కూడా గెలిపించలేని అసమర్థుడు బండి సంజయ్ అన్నారు. బండి సంజయ్ హిందూ మతం నీ ఒక్కడి సొత్తు కాదని, మేమంతా హిందువులమే అని అన్నారు. బీజేపీ వ్యతిరేకంగా మాట్లాడితే హిందూ ద్రోహులమా అని ప్రశ్నించారు. కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ ఐదేళ్లపాటు కొనసాగుతూ అభివృద్ధి కోసం ఎన్నికోట్ల నిధులు తీసుకొవచ్చారో ప్రజలకు చెప్పాలన్నారు. శ్రీరామ భక్తుడైన బండి సంజయ్ భద్రాచలం శ్రీసీతారాముల దేవాలయం, కొండగట్టు ఆంజనేయస్వామి, వేములవాడరాజన్న, ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయాల అభివృద్ధికి తెలంగాణలోని దేవాలయాల అభివృద్ధికి ఎన్నికోట్ల నిధులు తీసుకువచ్చారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మరికొద్ది రోజుల్లో పార్లమెంట్ ఎన్నికలు వస్తున్నాయని రాజకీయ లబ్ధికోసం హిందూ దేవుళ్ల ఫోటో అడ్డుపెట్టుకొని రాజకీయం చేయడం సరైనది కాదన్నారు. మీపార్టీ నేతలే బండి సంజయ్‌కి టికెట్ ఇవ్వద్దని ఆరోపణలు వినిపిస్తున్నాయని తెలిపారు. బీజేపీ కార్యకర్తలు కాపాడలేని మీరు కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే అర్హత బండి సంజయ్‌కి లేదన్నారు. ఈ సమావేశంలో మండల యూత్ కాంగ్రెస్ నాకయడు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్లను కలిసిన డోర్స్ నూతన కార్యవర్గం

**-అభినందనలు తెలిపిన కలెక్టర్**



**సిరిసిల్ల బ్యూరో, జనవరి 17, ప్రభాతవార్త:**

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ ఎన్ భీమ్యా నాయక్‌లకు డోర్స్ నూతన కార్యవర్గ సభ్యులు బుధవారం సమీకృత జిల్లా కారాలయాల సముదాయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తమ ఎంపికను జిల్లా కలెక్టర్‌కు తెలియచేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అధికారుల అసోసియేషన్ (డీఓఎఆర్ఎస్) నూతన కార్యవర్గ సభ్యుల ఎంపిక ఇటీవలే జరిగింది. డోర్స్ ఫౌండర్ ఛైర్మన్‌గా అదనపు కలెక్టర్ ఎన్ భీమ్యానాయక్ ఉండగా, డోర్స్ అధ్యక్షుడుగా జిల్లా రవాణా అధికారి వై కొండల్‌రావు, జనరల్ సెక్రటరీగా ఎ వినోద్‌కుమార్, కోశాధికారిగా పిబి శ్రీనివాసచారి, ప్రచార కార్యదర్శిగా మామిండ్ల దశరథం ఎంపికయ్యారు.

# పదేళ్ల నిరంకుశ పాలన నుంచి తెలంగాణ బయటపడింది

**- పౌర సన్మాన సభలో జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండ రాం**

*వేములవాడ, ప్రభాతవార్త.*

పదేళ్ల నిరంకుశ పాలన నుంచి తెలంగాణ బయటపడిందని ప్రజలు స్వేచ్ఛ వాయువును పీల్చే రోజులు రావడం సంతోషంగా ఉందని జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండ రాం అన్నారు. వేములవాడ పట్టణంలో గురువారం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో శ్రీనివాస్ కోసం ఏర్పాటు చేసిన పౌర సన్మాన సభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడలో కుల సంఘాల పెద్దలు అందరూ కలిసి ఆది శ్రీనివాస్‌ను పౌర సన్మానం చేయడం చాలా అభినందనీయమని అన్నారు. ఆది గెలుపు కోసం మొన్నటి ఎన్నికల్లో చిరు కర్తవ్యాన్ని నిర్వహించానని అన్నారు. వేములవాడ నియోజక వర్గంలో బలమైన వ్యక్తులను తట్టుకొని పేదవాడైన ఆది శ్రీనివాస్‌ను గెలిపించిన నియోజక వర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో ప్రజలకు స్వేచ్ఛ వచ్చిందని అన్నారు. గత ప్రభుత్వం ఆరు లక్షలపైన అప్పులు చేసిన రాష్ట్రంలో సమస్యలు అలాగే ఉన్నాయని అన్నారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి, ఎమ్మెల్యేగా విజయాన్ని అందించిన నియోజక వర్గ ప్రజలకు ఎప్పటికీ రుణ పడి ఉంటానని అన్నారు. ఎమ్మెల్యే గెలిచిన తరువాత పౌర సన్మానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం, దానికి ముఖ్య అతిథులుగా కోదండ రాం రావడం జీవితంలో మరిచిపోలేని రోజని అన్నారు. గతంలో సమస్యలపై అలుపెరని పోరాటం చేసిన తనకు నియోజక వర్గ సమస్యలపై పూర్తి అవగాహన ఉందని అన్నారు.



వేములవా డనియోజక వర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో ఉన్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ అధ్యక్షులు నేరెళ్ల తిరుమల గౌడ్, జన సమితి జిల్లా అధ్యక్షులు బొజ్జ కనకయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు సాగరం వెంకటస్వామి, కౌన్సెలర్ బింగి మహేష్, మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మహేష్ తదితరులున్నారు.

# అక్రమంగా అరెస్ట్ చేసి జైలుకు పంపిన నాయకులను విడుదల చేయాలి

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

జగిత్యాల జిల్లాలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గత 6 నెలలుగా పేదలు గుడిసెలు వేసుకొని ఇండ్ల కోసం పోరాడుతున్న వారి గుడిసెలను తొలగించి, సిపిఎం పార్టీ నాయకులపై అక్రమ కేసులు బనాయించి వారిని జైలుకు పంపడాన్ని పెద్దపల్లి జిల్లా ప్రజా సంఘాల పోరాట వేదిక తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా కన్వీనర్ వేల్పుల కుమారస్వామి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగిత్యాల జిల్లా సిపిఎం పార్టీ నాయకుల అక్రమ అరెస్ట్‌కు నిరసనగా బుధవారం



గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి అక్రమంగా అరెస్ట్ చేసి జైలుకు పంపిన నాయకులను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో తీవ్ర స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు ప్రభుత్వంపై చేపడుతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి మహేశ్వరీ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సాగర్, పట్నం కమిటీ నాయకులు తిరుపతి, నాయకులు ఉపేందర్, సురేష్, శంకర్, మహేందర్, హమీదా, భాగ్య తదితరులున్నారు.

## జాతర వేలం పూర్తి -చైర్మన్ స్వామి

*శంకరపట్నం, ప్రభాత వార్త:*

సమ్మక్క - సారలమ్మ 2024 సంవత్సర జాతర టెండర్ వేలంపాట పూర్తి అయినట్లు కేశవపట్నం సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణ కమిటి చైర్మన్ గుర్రం స్వామి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ.... కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కేశవపట్నం తహశీల్ధార్ కార్యాలయం సమీపంలో వన దేవతలైన సమ్మక్క సారలమ్మ 2024 జాతరలో క్రయ విక్రయాలు జరిపేందుకు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉత్తర్వుల మేరకు కేశవపట్నం గ్రామపంచాయతీ కార్యాలయంలో బహిరంగ వేలం, కం టెండర్ నిర్వహించగా తల నీలాలు పొగు చేసుకొనుటకు 80 వేల రూపాయలు, టెంకాయలు విక్రయించుకునేందుకు 36 వేలు, బెల్లం విక్రయం కోసం 46 వేలు, పుట్నాలు, పేలాలు వెయ్యి రూపాయలు వేలంపాటలో ఆసక్తి గల దుకాణ నిర్వహణ దారులు పాల్గొని వేలంపాటలో మొత్తం 1 లక్ష 63వేల రూపాయలు నిర్వాహకులు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు చెల్లించనున్నట్లు స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండారి స్వప్న తిరుపతి, దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకులు పి. సత్యనారాయణ, ఈవో డివి మారుతి రావు, గ్రామపంచాయతీ కార్యదర్శి నర్సయ్య, నిర్వహణ కమిటి సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## జాతర ప్రాంగణనాన్ని పరిశీలించిన విహెచ్‌పి, భజరంగ్ దళ్ నాయకులు

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

గోదావరిఖని ఒడ్డున గల జనగామ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర జరిగే ప్రాంగణాన్ని విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్, జాతర ఉత్సవ కమిటీ నాయకులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా విహెచ్‌పి జిల్లా కార్యదర్శి అయోధ్య రవీందర్, జాతర ఉత్సవ కమిటీ అధ్యక్షులు పిన్నింటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. జాతరకు కేవలం నెల రోజుల సమయమే ఉన్నప్పటికీ అధికారులు ఇప్పటి వరకు కూడా ఎటువంటి పనులు జాతర సమీపంలో చేయకుండా మొద్దు నిద్రలో ఉన్నారని, జాతర మరో రెండు మూడు రోజుల్లో ప్రారంభం అవుతుందని అనగానే అప్పటి కప్పుడు పనులు చేయడం కోసం ఆర్భాటం చేస్తూ జాతర ప్రారంభం అయ్యాక ఏర్పాట్లపై దృష్టి పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో పది రోజులలో పనులు పూర్తయ్యేలాగా అధికారులు చర్యలు చేపట్టాలని, లేనిచో భక్తులను హిందూ సంఘాలను ఏకం చేసి పెద్ద ఎత్తున రామగుండం కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ



కార్యక్రమంలో నగర కార్యదర్శి మేడగోని రవీందర్, ఈసంపల్లి వెంకన్న, నేరెడు కొమ్మ వెంకటస్వామి, కొండపర్తి లింగన్న, మునగాల సంపత్, అడిగొప్పుల రాజు, కుంబార్ అజయ్, జలంధర్, ఎరుకుల సుధీర్, బాలు, మోహన్ రెడ్డి, పారుపల్లి చక్రపాణి, లడ్డూ తదితరులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషించి, కొట్టిన మహిళ రిమాండ్‌కు తరలింపు

*వేములవాడ, ప్రభాతవార్త.*

జయవరం గ్రామ శివారులో జరిగిన ఘటనలో దళిత మహిళను కులం పేరుతో దూషించి కొట్టిన మహిళను రిమాండ్‌కు తరలించినట్లు వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారి తెలిపారు. గత వారం రోజుల క్రితం వేములవాడ రూరల్ మండలం జయవరం గ్రామ శివారులో పత్తి వేరేందుకు మల్లారంకు చెందిన వజ్రవ్వ, జోగాపూర్‌కు చెందిన సునీత ఇద్దరు రాగా, పత్తి వేరేటకు మునుములు పట్టుకోగా, నా మునుము ఎందుకు పడుతావు అని వజ్రవ్వను సునీత కులం పేరుతో దూషించి, కర్రతో కొట్టగా, వజ్రవ్వ ఎడమ చేతి మీద తీవ్ర గాయం అయ్యింది. ఈ కేసు విచారణ జరిపి, జరిగిన విషయం నిజమేనని నిరూపణ అయినందున సునీతను వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారి రిమాండ్‌కు తరలించారు.

## సిరిసిల్ల పట్టణ సిఐగా బాధ్యతలు చేపట్టిన రఘుపతి

*సిరిసిల్ల బ్యూరో, జనవరి 17, ప్రభాతవార్త :*



సిరిసిల్ల పట్టణ సిఐగా బి రఘుపతి బ్యాదతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన ఉపేందర్‌ను బదిలీ చేస్తూ రఘుపతికి పట్టణ సిఐగా పోస్టింగ్ ఇచ్చారు. బుదవారం పట్టణ సిఐగా రఘుపతి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ రఘుపతి మాట్లాడుతూ పట్టణ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్యలున్నా నేరుగా వచ్చి కలువాలని, శాంతి భద్రతల విషయంలో అందరు సహకరించాలని కోరారు.

# రాజన్న సిరిసిల్ల వార్త



## సిఎంఓఎఐ ఉపాధ్యక్ష బరిలో పొనగోటి

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



సింగరేణి అధికారుల సంఘం ఎన్నికల్లో కంపెనీ స్థాయి ఉపాధ్యక్ష అభ్యర్థిగా పొనగోటి శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ నెల 28న జరిగే సిఎంఓఎఐ సింగరేణి అధికారుల సంఘం ఎన్నికల అధికారి, ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్‌కు బుధవారం గోదావరిఖని ఓసి 5 అడిషనల్ మెనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న పొనగోటి శ్రీనివాస్ నామినేషన్ పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు మద్ధతుగా హాజరయ్యారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ



*ఓదెల, ప్రభాత వార్త:*

కరీంనగర్ పట్టణంలోని భగత్ నగర్ లో తెలంగాణ ఉద్యమ నాయకులు, మాజీ ఐడిసి చైర్మన్ ఈద శంకర్ రెడ్డి తల్లి ఇటీవల మరణించారు. వారి పెద్దకర్మకు ఓదెల మండల నాయకులు కలిసి నివాళులు అర్పించి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గుండేటి ఐలయ్య యాదవ్, ముద్దమల్ల రమేష్, కాంతాల సమ్మిరెడ్డి, తుంగని శ్రీనివాస్ యాదవ్, పాకాల సంపత్ రెడ్డి, జంగా కొమురయ్య, గట్టు సమ్మయ్య, కరీంనగర్ ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు కుమారస్వామి తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## డాక్టర్ లక్ష్మి ప్రసాద్ పుట్టిన రోజు వేడుకలు

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



గోదావరిఖనిలో గత 25 సంవత్సరాల నుంచి వైద్య సేవలందిస్తున్న అంబికా ఆసుపత్రి అధినేత డాక్టర్ లక్ష్మిప్రసాద్ పుట్టిన రోజు వేడుకలను లక్ష్మినగర్‌లోని ఆసుపత్రిలో టిఎస్ ఎంఆర్‌పిఎస్ రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి యాసర్ల రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేయించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మేడి ప్రవీణ్, ఈర్ల ప్రేమ్ కుమార్, మహేష్, సంపత్ తదితరులున్నారు.

## ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి

*చందుర్తి, ప్రభాతవార్త.*



భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం మోహినికుంట మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధికి దాతలు కృషి చేయాలని గ్రామ సర్పంచ్ రాపల్లి గంగాధర్ అన్నారు. చందుర్తి మండలం నర్సింగాపూర్ మల్లికార్జున స్వామి ఆలయం ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ చేశారు. వేములవాడకు చెందిన దర్ర మల్లేశం, గొల్లపల్లి గ్రామానికి చెందిన బొల్లు శ్రీనివాస్‌లు రూపాయలు 50వేలతో ఆలయ ప్రహరీ గోడ నిర్మాణానికి విరాళాలు అందజేయగా, సర్పంచ్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాసారపు శ్రీనివాస్, ఆలయ చైర్మన్ నక్క గంగాధర్, నాయకులు ఇల్లంతకుంట గణేష్, చింతకుంట బాపయ్య, మేర్గు మల్లేశం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పండుగ ముగిసింది.. తిరుగు ప్రయాణంలో తప్పని తిప్పలు



- బస్సులు, రైళ్లలో కిక్కిరిసిన జనం



**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో దసరా, దీపావళి పండుగ తర్వాత అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే సం క్రాంతి పండుగ ముఖ్యంగా పల్లెల్లో, పట్టణాల్లో ఘనంగా జరుపుకుంటారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు ఈ నెల 12వ తేది నుండి 17వ తేది గురువారం వరకు సెలవులు ఇవ్వడంతో ప్రజలు పట్టణాల నుండి పల్లెబాట పట్టి వయప్రయాసాలకు ఓర్చి స్వస్థానాలకు చేరుకున్నారు. ఆరు రోజుల పాటు కుటుంబాలతో కలిసి సంతోషంగా బోగి, సంక్రాంతి, కనుమ పర్వదినాలను ఘనంగా జరుపుకున్నారు. సెలవులు ముగియడంతో ఒక్కరోజు ముందుగానే పట్టణాలకు జనం బయలుదేరడంతో ఆర్టిసి బస్టాండ్‌లు, రైల్వేస్టేషన్లు తిరుగు ప్రయాణంలో ప్రజలకు తిప్పలు తప్పడం లేదు. హుజూరాబాద్, జమ్మికుంట ఆర్టీసీ బస్టాండ్‌లలో జమ్మికుంట, బిజిగిరిషరీఫ్, ఉప్పల్ రైల్వేస్టేషన్‌లలో రైళ్ల కోసం ప్రయాణికులు కాలుపెట్టి నిలుచునే స్థలం లేకున్న ప్రయాణాలు కొనసాగించారు. గత 15రోజులుగా ఖాజీపేట-బల్లార్షా సెక్షన్ల మధ్య అనేక స్థానిక రైళ్లను రద్దు చేసిన రైల్వే అధికారులు ఈనెల 16వ తేది నుండి యధావిధిగా అన్ని రైలు బండ్లను నడుపుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో మహిళ ప్రయాణికుల సంఖ్య ఈ పర్వదినాలలో ఎక్కువగా పెరిగింది. ఆర్టీసీ అధికారులు మాత్రం ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా ఆయా రూట్లలో బస్సుల సంఖ్యను పెంచకపోవడంతో ప్రయాణికులు పడరాని పాట్లు పడుతున్నారు. దీనికి తోడు హుజూరాబాద్ డివిజన్ ప్రాంతంలో కొత్తకొండ వీరభద్రస్వామి జాతరకు అనేక ప్రాంతాల నుండి భక్తులు పోటెత్తారు. ఈ ప్రాంతంలోని ఆర్టిసి బస్సులు జాతరకు బస్సులు పెట్టడంతో ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా వారం రోజుల పాటు ఆర్టీసీ అధికారులు హైదరాబాద్, కరీంనగర్, వరంగల్ ప్రాంతాలకు ఈ ప్రాంతం నుండి బస్సుల సంఖ్య పెంచాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రజలందరికీ నా ఎమ్మెల్యే పదవిని అంకితమిస్తున్నా

- వట్టిమల్లలో పల్లె దవాఖాన ప్రారంభం
- పలు కుల సంఘాల భవన నిర్మాణాలకు భూమి పూజ
- ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం కట్టుబడి ఉన్నాం
- వైద్య,విద్యా రంగాల పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
- మూలవాగు పై బ్రిడ్జిల నిర్మాణంకు చర్యలు
- ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్





**కోనరావుపేట,ప్రభాతవార్త:** తన పై నమ్మకం ఉంచి అస్లెంబీకి పంపించిన వేములవాడ నియోజక వర్గ ప్రజలకు నా ఎమ్మెల్యే పదవిని అంకితమిస్తున్నానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం కోనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించిన ఆయుష్మాన్ భవ పల్లె దవాఖానను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల కష్ట,సుఖాలు తెలిసిన వ్యక్తిగా తన పై పూర్తి విశ్వాసం ఉంచి, జరిగిన ఎన్నికల్లో అసెంబ్లీకి పంపిన ప్రజలకు జీవితాంత రుణపడి ఉంటానని అన్నారు.జీవితం ఉన్నంత వరకు ఈ ప్రాంతానికి శక్తివంచన లేకుండా సేవ చేస్తానని అన్నారు. ప్రజారోగ్యం పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఎన్నికల్లో సమయంలో హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలులో ప్రభుత్వం చిత్త శుద్ధి ఉందన్నారు. పేదలకు మరింతా మెరుగైనా వైద్య సేలందించేందుకు పల్లెదవాఖానలు ఎంతో ఉపయోగపడుతాయని అన్నారు. నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచడం కాంగ్రెస్ ప్రభుత్వం పాలన చిత్తశుద్ధిని తెలుపుతుందన్నారు. మూలవాగు పై హైలెవల్‌వంతెనల నిర్మాణానికి ప్రతి పాదనలు చేసిన వాటికి వెంటనే టెండరు వేసేలా కృషి చేస్తామన్నారు. వట్టిమల్ల గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం లేదని స్థానికులు తెలపడంతో బాదేసిందన్నారు. మహాలక్ష్మి పథకం ఈ గ్రామ ప్రజలు వినియోగించుకుంటలేరని, త్వరలోనే ఈ గ్రామానికి ఆర్టీసి బస్సు వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామంలో తాగు నీటి సమస్య ఉందనీ, నా దృష్టికి రావడంతో వెంటనే బోరు మోటర్ వేసేందుకు నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా గ్రామాలాభివృద్ధి చేసుకుందామని, ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకరావాలనీ,ఎవరైనా సూచనలు కూడా చేయవచ్చున్నారు. అంతకుముందు ఆది శ్రీనివాస్‌ను డప్పు చప్పుళ్లతో,టపాసులు పేల్చి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కుల సంఘాల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సమావేశంలో సర్పంచ్ స్వప్న, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ,ఎంపీపీ చంద్రయ్య,ఉపసర్పంచ్ వుంగమ గౌడ్,మార్క్‌ఫెడ్ డైరెక్టర్ బండనర్సయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, కాంగ్రెస్ నాయకులు కేతిరెడ్డి జగన్‌రెడ్డి,కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఫిరోజ్‌పాషా, తాళ్లపల్లి ప్రభాకర్,నాగండ్ల భూమేష్,శ్రీనివాస్‌లు ఉన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులు అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరవయ్యేలా కృషి చేయాలి

- టిఎన్‌జీవో జిల్లా క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** టిఎన్‌జీవో సంఘం పెద్దపల్లి జిల్లా నూతన సంవత్సర వాల్ క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ చేతుల మీదుగా కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వ ఉద్యోగులు ప్రజా సంక్షేమం గురించి కృషి చేస్తున్నారని, ప్రభుత్వ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు చేరవయ్యేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిఎన్‌జీవో అధ్యక్షులు బొంకూరి శంకర్, జిల్లా కార్యదర్శి మేనేని సందీప్ రావు, సహ అధ్యక్షులు నూగూరి సుధీర్, వైస్ ప్రెసిడెంట్లు కొమురయ్య, పబ్లిసిటీ సెక్రటరీ మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అయిరెడ్డి సందీప్ రెడ్డి, కార్యదర్శి ప్రవీణ్, రూరల్ అధ్యక్షులు ఆకుల సురేష్, కార్యదర్శి అంజి, సుల్తానాబాద్ అధ్యక్షులు పిన్క సత్యనారాయణ, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు అనిత, రాజేందర్, రాజరత్నం, ప్రేమ్, యు.శ్రీనివాస్, స్వప్న, సంజీవ రాణి, మణెమ్మ, ఫర్జానా, రాజారత్నం, అరుణ, సరిత, శివ, సురేష్, రఫీ, అమృత్ తదితరులున్నారు.



# గురుకుల ప్రవేశానికి ఈనెల 20 వరకు గడువు పొడగింపు

- ప్రిన్సిపాల్ ఎల్. స్వాతి

**చొప్పదండి ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల్లో ప్రవేశాల గడువును ఈనెల 5 వరకు పొడగించారని చొప్పదండి సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ఎల్. స్వాతితెలిపారు. ఈ మేరకు ఉన్నతాధికారులు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. గురుకులంలో ఐదవ తరగతిలో ప్రవేశానికి గాను దరఖాస్తులను అహ్వానిస్తున్నామని అన్నారు. 2023-24 విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు గురుకుల ప్రవేశానికి దరఖాస్తు చేసుకునేందుకు అర్హులన్నారు. ఈనెల 20 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని అన్నారు. సంబందిత దరఖాస్తులను 100 రూపాయల ఫీజు చెల్లించి ఆన్‌లైన్‌లో సమర్పించాలని కోరారు. ఈ విద్యార్థులకు 2024ఫిబ్రవరి 11న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రవేశ పరీక్ష సంబందిత ప్రవేశ కేంద్రాలలో నిర్వహిస్తారని తెలిపారు. విద్యార్థులు ప్రస్తుతం చదువుతున్న 4వ తరగతి బోనఫైడ్ సర్టిఫికెట్ లేదా స్టడి సర్టిఫికెట్ ఆన్‌లైన్ లో సమర్పించాలని అన్నారు. అర్హత గల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# 20న నవోదయ ప్రవేశ పరీక్ష

- ప్రిన్సిపాల్ పి. మంగతాయారు

**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంలోని జవహర్‌నవోదయ విద్యాలయంలో 6వ తరగతిలో ప్రవేశానికి ఈనెల 20న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు నవోదయ ప్రిన్సిపాల్ పి. మంగతాయారు తెలిపారు. ఉమ్మడి జిల్లా నుండి 7105 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు చేసుకున్నారని వీరికి ఈనెల 20న ఉదయం 11.30 నిమిషాల నుండి 1.30 వరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 36 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. హన్మకొండ జిల్లా పరిధిలో ముల్కనూర్‌లో ఒక పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయగా అందులో 111 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలో మహదేవ్‌పూర్‌లో ఒక సెంటర్‌ను ఏర్పాటు చేయగా 197 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. కరీంనగర్ జిల్లాలో 12 సెంటర్‌లను ఏర్పాటు చేయగా 2176 మంది విద్యార్థులు, జగిత్యాల జిల్లాలో 11 సెంటర్లు ఏర్పాటు చేయగా 2017 మంది విద్యార్థులు, రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఐదు సెంటర్లు ఏర్పాటు చేయగా 1785 మంది విద్యార్థులు, పెద్దపల్లి జిల్లాలో ఐదు సెంటర్లు ఏర్పాటు చేయగా 1385 మంది విద్యార్థులు, సిద్దిపేట జిల్లా పరిధిలో హుస్నాబాద్‌లో 1 సెంటర్ ఏర్పాటు చేయగా 232 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షకు హాజరు కానున్నరని తెలిపారు.

# చెక్ డ్యామ్ బ్లాస్టింగ్‌కు పాల్పడ్డ దుండగులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలి

- పారిపోయిన వ్యక్తులను అరెస్ట్ చేసేంత వరకు బిఎస్‌పి పక్షాన పోరాడుతాం
- పెద్దపల్లి నియోజక వర్గ బిఎస్‌పి ఇన్‌ఛార్జి దాసరి ఉష



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** భూగర్భ జలాలు అడుగంటి పోకుండా రైతులకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో భోజన్నపేట మూలసాల గ్రామాల మధ్య గల హుస్సేన్ మియా వాగుపైన ఆరు సంవత్సరాల క్రితం సుమారు 3 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన చెక్ డ్యామ్ బ్లాస్టింగ్ చేయాలని ప్రయత్నించిన దుండగులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని పెద్దపల్లి నియోజక వర్గ బిఎస్‌పి ఇన్‌ఛార్జి దాసరి ఉష డిమాండ్ చేశారు. బుధవారం బిఎస్‌పి నాయకులతో వెళ్లి బ్లాస్టింగ్‌కు పాల్పడేందుకు యత్నించిన స్థలాన్ని పరిశీలించారు. అక్కడ బ్లాస్టింగ్ చేయడం కోసం ఆరు వేసిన ఆరు రంధ్రాలను పరిశీలించారు. విధి నిర్వహణలో అప్పుడే అక్కడకు వచ్చిన ఎస్ఐ 2 మల్లేష్‌తో మాట్లాడుతూ రైతులకు ముఖ్యంగా కొత్తపల్లి, భోజన్నపేట, మూలసాల గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన చెక్ డ్యామ్‌ను బ్లాస్టింగ్ చేయాలని చూసిన దుండగులు ఎంతటి వారైనా సరే కఠినంగా శిక్షించాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత పోలీస్, ఇరిగేషన్ అధికారులపైన ఉన్నదని అన్నారు. కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులే ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని ప్రజలు చర్చించుకుంటున్నారని, అది ఎంతటి వారైనా వదిలి పెట్టే ప్రసక్తే లేదని, వారిని అరెస్ట్ చేసే దాకా బిఎస్‌పి పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని, తాము గెలిచిన, ఓడిన ప్రజల పక్షాన, ముఖ్యంగా రైతుల పక్షాన పోరాడుతామని అన్నారు. కార్యక్రమంలో నియోజక వర్గ అధ్యక్షులు బొంకూరి దుర్గయ్య, ప్రధాన కార్యదర్శి సాతూరి అనిల్, నియోజక వర్గ ఈసి మల్లారపు రవీందర్, నాయకులు బొంకూరి సురేందర్, సన్నీ, ఓం ప్రకాష్ తదితరులున్నారు.

# రాష్ట్రస్థాయి కరాటే పోటీల బ్రోచర్ ఆవిష్కరణ



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** ఒకినావా మార్షల్ ఆర్ట్ అకాడమీ యొక్క ఇంటర్‌స్టేట్ కరాటే చాంపియన్ షిప్ పోటీలు ఫిబ్రవరి 11, 2024 తేదీన స్థానిక అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో నిర్వహించనున్నట్లు, ఈ సందర్భంగా బుధవారం కరాటే పోటీలకు సంబంధించిన బ్రోచర్‌ను అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమి ఛీఫ్ ఇన్‌స్ట్రక్టర్ కె.వసంత్ కుమార్, పలువురు ఇన్‌స్ట్రక్టర్లు పుల్లూరి శ్రీనివాస్, బి.ప్రవీణ్ గౌడ్, తిరుపతి, రాజశేఖర్ రెడ్డి, సందీప్‌లు పాల్గొన్నారు. 11న జరిగే రాష్ట్రస్థాయి జరిగే కరాటే పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు వి.నరేందర్ రెడ్డి తెలిపారు.

# భావితరాలకు అయోధ్య చరిత్రను వివరించాలి





**- ఆర్ ఎస్ ఎస్ బాద్యులు సామాల కిరణ్,శంకరయ్య**

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:** అయోధ్య రాంమందిర్ నిర్మాణం కోసం హైందవ జాతీపై ఆకృత్యాలను భావితరాలకు వివరించాలని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ విభాగ్ శారీరక్ ప్రముఖ్ సామాల కిరణ్,విభాగ ప్రచార ప్రముఖ్ శంకరయ్య సూచించారు.అయోధ్య రామ మందిరంలో ఈ నెల 22న ప్రాణ ప్రతిష్ట ఘట్టం జరుగనున్న నేపథ్యంలో గ్రామాల్లోని ఆలయాల్లో మహత్తర కార్యక్రమాన్ని భక్తులు వీక్షించడానికి చేపట్టాల్సిన ఏర్పాట్ల కోసం బుధవారం తిమ్మాపూర్ మండలంలోని కొత్తపల్లి గల ఓ ప్రయివేట్ ఫంక్షన్ హాల్‌లో తిమ్మాపూర్ ఖండ (తిమ్మాపూర్,చిగురుమామిడి,గన్నేరువరం, మండలాల సన్నాహాక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ అయోద్యలో రాముని గుడి నిర్మాణం కోసం ఏర్పడ్డ ఎన్నో అడ్డంకులు,ఆలయ నిర్మాణం కోసం ఎంతో మంది చేసిన ప్రాణ త్యాగాలు,కోర్టు వివాదాలు,రాజకీయ పార్టీల కుతంత్రాలు,అయోధ్య రామ మందిరం యొక్క పూర్తి సమాచారం,ఇతరాత్రా అంశాలను జాగృతి ప్రత్యేక సంచికలో పూర్తి స్దాయిలో పొందుపరిచారని,సంచికను ప్రతి ఒక్కరు చదవాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జాగృతి ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు.అయోధ్య లో బాల మారుని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం సందర్బంగా ఈనెల 22న ప్రతి ఇంటీలో ఐదు ఆపైన దీపాలను వెలిగించి ఊరంత దీపావళి పండుగను తలపించేలా ఏర్పాట్లు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవహాక కొండేటీబాలరాజు, సహకార్యవహాక గుత్తికొండ రాజశేఖర్,పుల్లూరి రామరావు,ఆవుల కుమార్ ,సందీప్,వినిత్,సంపత్,దరివల్లి నర్సింగరావు,తోపాటుగా వివిద క్షేత్రాలకు సంబందించిన ముఖ్య కార్యకర్తలతోపాటుగా 300 మంది కార్యకర్తలు పాల్గోన్నారు.

# నెలల తరబడి నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం

**- వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీటి లీకేజీ**

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** గత కొన్ని నెలల నుండి చిగురుమామిడి, సుందరగిరి గ్రామాల మధ్యలో ప్రధాన రహదారికి పక్కన ఓ రైతు పొలంలో నిలువెత్తు నిర్లక్ష్య సాక్ష్యం, మిషన్ భగీరథ నీటి లీకేజీతో నీరు వృధాగా పోతున్న దృశ్యం మంగళవారం రోజున ప్రభాతవార్త కెమెరాకు చిక్కడంతో క్లిక్ అనిపించడం జరిగింది. ఈ సమస్యను సంబంధిత భగీరథ సిబ్బందిగానీ, అధికారులు గానీ చూడకపోవడం బాధాకరం. కోట్లాది రూపాయలు వెచ్చించి శుభ్రమైన మంచి నీటిని ప్రజలకు అందించాలనే లక్ష్యంతో మిషన్ భగీరథ పథకాన్ని తెచ్చిన విషయం చిగురుమామిడి మండలంలో ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమే. అయితే పథకం మంచిదా అంటే మంచిదే అని అంటున్నారు. కాకాపోతే గ్రామాల్లో పూర్తి స్థాయిలో భగీరథ నీటిని అందించలేక పోతున్నారనేది మాత్రం నిజమని మండల ప్రజలే బహిరంగంగా అంటున్నారు. ఇలాంటి లీకేజీలు పట్టించుకోక పోవడం భగీరథ అధికారులకు షరా మామూలుగా మారి పోయంది. ఇప్పటికైనా భగీరథ లైన్‌లు, పైపులు సరిగా ఉన్నాయా, నీటి సరఫరా ప్రకియ సజావుగా సాగుతుందా, పైపులు పగిలిపోతున్నాయా వంటి వాటిని సిబ్బంది నిరంతరం పర్యవేక్షించక పోవడం దురదృష్టకరం.



# ప్రజల చైతన్యం కోసమే.. భారత్ వికసిత్ సంకల్ప యాత్ర

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ప్రజాసంక్షేమంతో సమాజంలో అట్టడుగున కింది స్థాయిలో ఉన్న వారిని ఒక ఉన్నత స్థాయి తీసుకెళ్లేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోడి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ఆవిశ్రాతంగా కృషి చేస్తుందని మున్సిపల్ చైర్మన్ గందె రాధిక, బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డిలు అన్నారు. బుదవారం అంబేద్కర్ చౌరస్తా వద్ద వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా డిజిటల్ స్క్రిన్ ద్వారా మోడి ప్రభుత్వ హామీలు, పథకాలను ప్రజలకు వివరించి, వీక్షించారు. ఈ పథకాలపై అవగాహన మరియు ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర అనే దేశ వ్యాప్తంగా కార్యక్రమాన్ని చేపడుతుందని వారు తెలిపారు. దేశంలో అన్ని జిల్లాలలో అన్ని గ్రామ పంచాయితీలలో, పట్టణాలలో చేపడుతున్నారని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలపై ఎల్ఈడి స్క్రిన్‌పై ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేవిధంగా కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, పియం స్వానిధి, ప్రధాన మంత్రి భీమా యోజన, ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన, పోషణ అభియాన్, ఉజ్వల 2.0, ఆవాస్ యోజన వంటి కార్యక్రమాల గురించి వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరి ఈ సంక్షేమ పథకాలు అందించాలని ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెపా డిఎంసి శ్రీవాణి, ఐసీడిఎస్ సూపర్‌వైజర్ తిరుమల, మున్సిపల్ కౌన్సిలర్లు వెంకట్‌రెడ్డి, లావణ్య, సుశీల, ఎఈవో సతీష్, బల్దియా మేనేజర్ రామ్మోహన్‌రాయ్, కో ఆర్డినేటర్ దేవేందర్‌రావు, మెప్మా ఎడిఎంసి మానస, ఇండియన్ గ్యాస్ మేనేజర్ దేవేందర్‌రెడ్డిలతో పాటు సిఎల్ఆర్పీలు, ఆర్పిలు పలువురు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## ప్రభుత్వ బిసి విద్యార్థులకు పూర్తి ఫీజులు చెల్లించాలి



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన బిసి సంక్షేమ సంఘం సమావేశంలో ఇంజనీరింగ్,మెడిసిన్,పీజి,డిగ్రీ కోర్సులు చదివే విద్యార్థులకు పూర్తి ఫీజులు ప్రభుత్వమే చెల్లించాలని బిసి సంక్షేమ సంఘం విజ్ఞప్తి చేసింది.ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ మాట్లాడుతూ గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హాయంలో 2008లో ప్రవేశపెట్టిన పూర్తి రీయింబర్స్మెంట్ పథకాన్ని రద్దు చేసి 2014లో బిఆర్ఎస్ ప్రభుత్వం సగం ఫీజులు ఇస్తూ విద్యార్థుల గొంతు కోసిందని విమర్శించారు.అప్పటి నుంచి ఇప్పటి వరకు పెద్దఎత్తున విద్యార్థులకు పూర్తి ఫీజులు ఇవ్వాలని ఎన్నిధర్నాలు చేసినా గత ప్రభుత్వం స్పందించలేదని అన్నారు.కనీసం ఇప్పుడైనా కాంగ్రెస్ ప్రభుత్వం నాటి పథకాన్ని పునరుద్దరించాలని ప్రభుత్వానికి విన్నవించారు.ఎస్సీ,ఎస్టీ మైనార్టీ విద్యార్థులకు ఇస్తున్న మాదిరిగా బిసి,ఇబిసి విద్యార్థులకు కూడా పూర్తి ఫీజులు మంజూరు చేయాలని కోరారు.ఐఐటీ,ఐఐఎం,ఎన్ ఐటీ కోర్సులు చదివే విద్యార్థులకు కూడా పూర్తి ఫీజులు చెల్లించాలని కోరారు.రాష్ట్రంలో 290 కాలేజి చర్లకు సొంత భవనాలు నిర్మించి సౌకర్యాలు కల్పించాలన్నారు.బిసి స్టడీ సర్కిల్‌లకు రూ.200 కోట్లు కేటాయించాలని కోరారు.ఫెడరేషన్లకు జనాభా నిష్పత్తిలో రూ.2 వేల కోట్లు కేటాయించాలని,కులాంతర వివాహాలు చేసుకునే బిసికులాల వారికి ప్రోత్సాహక పారితోషికం రూ.2 లక్షల 50 వేలకు పెంచాలని,బిసి అడ్వకేట్‌లకు ఇచ్చే స్టైఫండ్ రూ.1000 నుంచి రూ.10 వేలకు పెంచాలని,బిసి కాలేజి హాస్టల్ విద్యార్థులకు పాకెట్ మనీ నెలకు రూ.500 మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిసి సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ,బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య,యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్,బిసి సంక్షేమ సంఘం జగిత్యాల నియోజకవర్గం అధ్యక్షుడు తిరుపురం రాంచందర్,యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనుమల్ల సంజయ్ స్రామాట్,బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు జాజాల శ్రవణ్‌కుమార్,బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాల కార్మిక నిర్మూలనకు అందరు సహకరించాలి..

# జిల్లా కో ఆర్డినేటర్ సంపత్

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రతి ఒక్కరి బాల కార్మిక నిర్మూలనకు సహకరించాలని చైల్డ్ హెల్ప్‌లైన్ జిల్లా కో ఆర్డినేటర్ సంపత్ బుధవారం అన్నారు. హుజురాబాద్ పట్టణంలోని ఇటుక బట్టీలు, రెస్టారెంట్లు, హోటల్స్, దుకాణాలను ఆపరేషనల్ స్మైల్ టీం సందర్శించి పిల్లలు ఎవరైన పనిచేస్తున్నారా అని ఆరా తీసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ యాజమానులకు బాల కార్మిక చట్టం గురించి కల్పించామన్నారు. బాల కార్మిక నిర్మూలన కోసం అందరు సహకరించాలని, పిల్లలను పనిలో పెట్టకోవద్దని, వారిని బడికి పంపాలని అన్నారు. పిల్లలు బడికి, పెద్దలు పనికి అనే నినాదంతో జీవించాలని, అలా కాకుండా పిల్లలను పనిలో పెట్టుకుంటే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ లేబర్ ఆఫీసర్ చందన, బాలల పరిరక్షణ అధికారి రమేష్, చైల్డ్ హెల్ప్‌లైన్ కేసు వర్కర్ ప్రియాంక, పోలీస్ కానిస్టేబుల్ రవీందర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.



# హిట్ అండ్ రన్ నూతన చట్టాన్ని తొలగించాలి




**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ఇటీవల కొత్తగా తీసుకువచ్చిన చట్టం హిట్ అండ్ రన్ చట్టాన్ని పూర్తిగా ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం హుజురాబాద్ పట్టణంలో లారీ డ్రైవర్ అండ్ క్లీనర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్-కరీంనగర్ జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. అసోసియేషన్ కార్యాలయం వద్ద ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నిరసనగా సమ్మె నిర్వహించారు.

ముందుగా ధర్నాలో పాల్గొన్న కార్మికులకు పూలమాలలు వేసి సమ్మెను ప్రారంభించారు. రోడ్డుపై అరగంటకు పైగా ధర్నా నిర్వహించిన లారీ డ్రైవర్లు, క్లీనర్లు డ్రైవర్లకు గులాబీ పువ్వులు ఇచ్చి వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా లారీ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ హిట్ అండ్ రన్ కేసులో డ్రైవర్‌కు 10ఏళ్ల జైలు శిక్ష, 7లక్షల రూపాయల భారీ జరిమానా విధించాలని కేంద్ర ప్రభుత్వం చట్టాన్ని తీసుకురావడం డ్రైవర్లు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేసారు.

ఒకవేళ జైలు శిక్ష పడితే 10ఏళ్ల పాటు లారీ డ్రైవర్ల కుటుంబాలకు దూరంగా ఉండవల్సి వస్తుందని, తమ కుటుంబాలు రోడ్డున పడుతాయని, వారు ఆవేదన వ్యక్తం చేసారు. ఏ స్థాయిలో 7లక్షల జరిమానా చెల్లించడం సాధ్యం కాదని, ఏ నిబంధనల వల్ల కొత్తవారు ఈ డ్రైవర్ వృత్తిని చేపట్టేందుకు ముందుకు రారని, లారీ అసోసియేషన్ నాయకులు వాపోయారు. అందుకే శిక్షతో జరిమానా తగ్గించాలని లారీ అసోసియేషన్ డిమాండ్ చేసింది. లేదంటే పూర్తిగా చట్టాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేసారు. ఈ ఆందోళనలో అసోసియేషన్ అధ్యక్షుడు యండి సలీం, కార్యదర్శి యండి మజీద్, ఉపాధ్యక్షులు యండి జానీ, నాయకులు జగన్నాదం, యండి సజ్జు, రమేష్, తిరుపతి,

హైమద్, రషీద్, రాంప్రసాద్, శంకరయ్య, హరిశంకర్, మెయిన్, శ్రీను, అరవింద్‌లతో పాటు వందమందికి పైగా డ్రైవర్లు పాల్గొన్నారు.

# రెండు పంటలకు సమృద్ధిగా నీరందించాలి

**- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**




**నర్సంపేట, జనవరి 17, ప్రభాతవార్త**

గత ప్రభుత్వం నియోజకవర్గంలో మూడు నాలుగు సంవత్సరాలు ఇరిగేషన్ సర్క్యూట్ ప్లాన్ ప్రకారం గోదావరి జలాలను తీసుకొచ్చి రెండు పంటలకు నీరందించామని అదేవిధంగా ప్రస్తుతం కూడా రైతులను ఇబ్బందులను పెట్టకుండా నీరందించాల్సిన బాధ్యత పాలకులపై ఉందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. గురువారం నర్సంపేట బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేకమైన ఏజెన్సీని పెట్టుకొని సమగ్రమైన ప్రణాళిక ద్వారా సాగుకు గోదావరి నీళ్లను తీసుకొచ్చామని, కాంగ్రెస్ ప్రభుత్వంలో గతంలో లాగా రైతులకు సాగు నీళ్లు వస్తాయా? రావా? అని రైతులు ఆందోళన చెందుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఒక్కసారైనా అధికారులతో సమీక్షించారా? గతంలో పూడుకుపోయిన కాలువలకు పూడిక తీసి సమృద్ధిగా నీళ్లు, కాలవల ద్వారా పారించాం. నియోజకవర్గంలో ప్రతి ఎకరాలకు సరిపోను నీళ్ల అందించింది గత బీఆర్ఎస్ ప్రభుత్వం. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు ఏనాడు నీళ్ల రావటం లేదని అడిగిన దాఖలాలు లేవు. పాఖాల గోదావరి జలాల ప్రాజెక్టు బూటకమన్నా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ రోజు దేనిని బేస్ చేసుకొని తైబంది ఇస్తామని అంటున్నారో స్థానిక ఎమ్మెల్యే చెప్పాలన్నారు. ప్రాజెక్టుల్లో నీటి నిలువలు ఉన్నప్పటికి, ఇప్పుడు ఎస్సీ రెస్పీ కాలువల ద్వారా నీళ్లు ఎందుకు రావటంలేదో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పాలన్నారు. ఎమ్మెల్యే సమీక్షించి 100 శాతం తైబంది కారు చేసి నార్లు పోసిన తర్వాత విష ప్రచారం చేస్తున్నారన్నారు. అసలు ఎన్ని ప్రాజెక్టులు ఉన్నాయో కూడా ఈ కాంగ్రెస్ నాయకులకు తెలియదన్నారు. నియోజకవర్గంలో డీబీఎం 38, 40, 48 ద్వారా 50 వేల ఎకరాల పై చిలుకు పంటలు సాగులో ఉండేవన్నారు. ఈ రోజు ఆ కాలువల ద్వారా నీరు ఎందుకు రావటం లేదు బోర్లు, బావులు, ఉన్న రైతులు కాలువ ద్వారా వచ్చే నీళ్ల వాడొద్దని అంటున్నారు. ఎందుకు?

పాఖాలకు నీల్లు తీసుకువస్తే కాళ్ల కడిగి నెత్తిన చల్లుకుంటామన్న నాయకులు ఈరోజు ఎక్కడికి పోయారన్నారు. నర్సంపేట నియోజకవర్గ ఇరిగేషన్ అధికారే నీల్లు రావని, పంటలు వేసుకోవద్దనీ ప్రకటన ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే తక్షణమే నియోజకవర్గ సాగునీటిపై ఇరిగేషన్, రెవిన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ నాయకులు విడుదల చేసి ప్రకటనలు, అధికారులు చెప్పే మాటలతో రైతులు అయోమయంలో ఉన్నారన్నారు. తైబంది నిర్ణయించిన అధికారులు తక్షణమే స్పందించి, బాధ్యత వహించి రైతులకు సమాధానం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకట నారాయణగౌడ్, ఖానాపురం ఎంపిపి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, నాయకులు బండి రమేష్, గోనె యువరాజు, తోటకూరి రాజు, ఖానాపురం బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటరామ్ నర్సయ్య పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా విగ్రహాల ఊరేగింపు వేడుకలు

**చెన్నారావుపేట, జనవరి 17, ప్రభాతవార్త**

మండలంలోని లింగగిరి గ్రామంలో మంగళవారం రాత్రి విగ్రహాల ఊరేగింపు కన్నుల పండుగగా కొనసాగింది. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలోని శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి జాతర అంగరంగ వైభవంగా కొనసాగింది. చివరి రోజు లక్ష్మిచెన్నకేశవస్వామి విగ్రహాల ఊరే గింపు ఎంతో సాంప్రదాయబద్ధంగా నిర్వహిం చారు. ఆలయ పూజారి సముద్రాల సుదర్శన చార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం గ్రామ సర్పంచ్ మాదారపు భాస్కర్, ఉపసర్పంచ్ బూర్గు రాజ శేఖర్‌ల ఆధ్వర్యంలో విగ్రహా లను తరలిం చారు. గ్రామంలో వాడవాడన విగ్రహాల ఊరేగింపు కొనసాగించారు. ఇందు కు గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఊరేగింపు వాహనాలకు ఎదురుగా వచ్చి నీళ్లను ఆరబోసి కొబ్బరికాయలు కొట్టి దీపాలతో స్వాగతించారు. స్వామివార్లను వేడుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

## పోలీసుల బందోబస్తు..

కాగా విగ్రహాల ఊరేగింపులో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. గత సంవత్సరం జరిగిన జాతరలోని ఘటనలు దృష్టిలో ఉంచుకొని సీఐ హతీరామ్, ఎస్ఐ శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఎలాంటి అవాం చనీయ ఘటనలు లేకుండా విగ్రహాల ఊరేగింపు ఎంతో ప్రశాంతంగా నిర్వహించారు. కాగా జాతర విజయవంతం కావడానికి సహకరించిన పోలీసు లకు గ్రామస్తులకు గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్యామ్, మల్లం సాగర్, మడబోయిన కుమారస్వామి, చీకటి వెంకన్న, రాకం వేణు, తాడెం ప్రభాకర్, అనుముల అశోక్, సాదెబోయిన రాజు, మల్లం వేణు పాల్గొన్నారు.

# ఘనంగా భారత్ వికాస్ సంకల్ప్ యాత్ర



**జమ్మికుంట, ప్రభాత వార్త:** కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు భారత్ వికాస సంకల్ప్ యాత్ర జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ చౌక్ సమీపంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, స్టేట్ బ్యాంక్ మేనేజర్ సోమ శేఖర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, మెప్మా టింఎసి మల్లీశ్వరిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి తెలియజేయాలని వారు పేర్కొన్నారు. పిఎమ్ఎస్‌వి అనిధి కార్యక్రమం ద్వారా ఇప్పటి వరకు 2014 మంది లోన్ తీసుకున్నారని, వారందరూ ఇన్సూరెన్స్ స్కీం ఉపయోగించుకున్నారని అన్నారు. భేటీ బచావో.. భేటీ పడావో వంటి కార్యక్రమాలు ఎన్నో ఉన్నాయని దానిని ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాలని అన్నారు. అనంతరం భారత్ వికాస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శిరీష, వైద్యులు అనిత, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, నోడల్ ఆఫీసర్ రవీందర్, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సదానందం, మహేష్, వార్డు ఆఫీసర్లతో పాటు సీఎల్ ఆర్పీలు జ్యోతి, మంజుల, ఆర్పీలు, పారిశుద్ధ్య కార్మికులు, వివిధ రంగాల కార్మికులు పలువురు పాల్గొన్నారు.

# జయముఖిలో స్టూడెంట్ ఎన్‌బుల్‌మెంట్ ప్రోగ్రాం

**చెన్నారావుపేట, జనవరి 17, ప్రభాతవార్త**

మండలంలోని ముగ్దుంపురంలోని జయముఖి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఐసీటీ అకాడమీ పేపాల్ ఆధ్వర్యంలో 21 రోజులుగా హాండ్స్ హాన్ ప్రోగ్రాం స్టూడెంట్ ఎనేబుల్మెంట్ ప్రోగ్రాంని 17-01 బుధవారం రోజున కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి.జానకి, తెలంగాణ అండ్ ఆంధ్రప్రదేశ్ ఐసీటీ అకాడమీ హెడ్ బి.గోపాల్, ఏసీటీ అకాడమీ తెలంగాణ ప్రాజెక్టు కోఆర్డినేటర్ బుర్ర దినేష్, ఐసీటీ అకాడమీ రిలేషన్షిప్ మేనేజర్ గౌస్ పాషా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యలో ఐసీటీ యొక్క ఏకీకరణలోని వివిధ సమస్యల గురించి విద్యార్థులకు విమర్శనాత్మకంగా అవగాహన కల్పించే విధంగా కూడా ఈ కోర్సు రూపొందించబడిందని. ఈ కోర్సును పూర్తి చేసిన తర్వాత విద్యార్థులకు విద్యలో ఐసీటీ యొక్క అర్థం, అవసరం ప్రాముఖ్యత అభివృద్ధి చెందుతున్న దోరణులతో డిమాండ్లకు అనుగుణంగా విద్యార్థులు తమను పెంచుకోవడానికి ఈ ట్రైనింగ్ ప్రోగ్రాం సహాయపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి.జానకి, కళాశాల ప్రెసిడెంట్ సీహెచ్ నర్సింహారెడ్డి, కళాశాల డైరెక్టర్ డా.సీహెచ్ వాహినిదేవి, కళాశాల యాజమాన్యం జీ.శంకర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.శ్రీనివాసరావు, కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ డా.ఈ.శ్రీరాం, కళాశాల వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, పవర్ బి.ట్రైనర్ మల్లికార్జున మాదవేంద్రసింగ్, కళాశాల వివిధ విభాగాల విద్యార్థులు పాల్గొన్నారు.

# వేరుశనగ చిరుసంచుల కార్యక్రమంపై అధికారుల సందర్శన

**నల్లబెల్లి, జనవరి 17, ప్రభాతవార్త**

జాతీయ ఆహార భద్రత మిషన్ పథకం కింద వేరుశనగ చిరుసంచుల క్షేత్రంపై జిల్లా వ్యవసాయ అధికారుల సందర్శన బుధవారం జరిగింది. ఇందులో భాగంగా మండలంలోని కొండాపూర్, కన్నారావుపేట గ్రామాలలో, నల్లబెల్లి మండలంలో జాతీయ ఆహార భద్రత పథకం కింద సరఫరా చేసిన వేరుశనగ మినికిట్ ప్రదర్శన క్షేత్రాన్ని జిల్లా వ్యవసాయాధికారి బి.ఉషా, ఎన్ఎఫ్ఎస్ఎం ఉమ్మడి జిల్లా కన్సల్టెంట్ బి.సారంగం, వ్యవసాయ విస్తరణ అధికారి భాస్కర్‌లు సందర్శించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.

## పోలీసుల పేరు చెప్పి డబ్బులు వసూలు చేసిన ఘటనలో కేసు నమోదు

**- ఒకరి అరెస్ట్, మిగతా వారిపై కొనసాగుతున్న విచారణ**

**- సిరిసిల్ల ఇన్‌ఛార్జి, వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారి**



*తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.*

పోలీసుల పేరు చెప్పి డబ్బులు వసూలు చేసిన ఘటనలో కేసు నమోదు అయినట్లు సిరిసిల్ల ఇన్‌ఛార్జి, వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారి తెలిపారు. ఈ నెల 12న తంగళ్ళపల్లి పోలీస్ వారు ట్రాక్టర్ వే బిల్లు చూపించనందున మూడు ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించగా, అదే అదునుగా చేసుకొని తంగళ్ళపల్లికి చెందిన అక్కపల్లి ఎల్లారెడ్డి అనే వ్యక్తి మూడు ట్రాక్టర్లలో ఒక ట్రాక్టర్ ఓనర్ అయిన సురా వెంకట రమణకు కాల్ చేసి తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ నుంచి మాట్లాడుతున్నానని, నేను ఎస్ఐతో మాట్లాడి మీ ట్రాక్టర్ తీసుకు వస్తా అని చెప్పి బెదిరించి, బలవంతంగా 13వేల రూపాయలు తీసుకొని, తమ సొంత ఖర్చులకు వాడుకున్నాడని తెలిపారు. మంగళవారం వెంకట రమణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎల్లారెడ్డిపై కేసు నమోదు చేసి, అక్కపల్లి ఎల్లారెడ్డిని మంగళవారం సాయంత్రం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని, మరికొంత మందిపై విచారణ జరుగు తుందని డీఎస్పీ తెలిపారు. పోలీసుల పేరుతో కానీ, పోలీసు వారికి మేము సన్నిహితులమని బెదిరించి, డబ్బులు వసూళ్లకు పాల్పడే వారి పట్ల అప్రమత్తంగా ఉంటూ అలాంటి సంఘటనలు మీ దృష్టికి వస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని డీఎస్పీ నాగేంద్ర చారి కోరారు.

## పద్మశాలి క్యాలెండర్ ఆవిష్కరించిన అదనపు కలెక్టర్



*పెద్దపల్లి, ప్రభాతవార్త.*

తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం (టిపియుఎస్) క్యాలెండర్‌ను బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ ఆవిష్కరించారు. పెద్దపల్లి కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో క్యాలెండర్ విడుదల చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సేవా భావం అలవర్చుకొని సమాజ సేవలో పద్మశాలి ఉద్యోగులు ముందుండాలని పిలుపునిచ్చారు. పేదలకు అండగా ఉండే కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరి మన్ననలను పొందాలని సూచించారు. పెద్దపల్లి జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కొలిపాక నర్సయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాముల దత్తాద్రి, జిల్లా ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల కోటేశం, అసోసియేట్ అధ్యక్షులు గౌడ ఆంజనేయులు, ఉపాధ్యక్షులు మహేశుని వెంకటేశం, సహాయ కార్యదర్శి వేముల సతీష్ కుమార్, బత్తుల వినయ్ కుమార్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పెండెం సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు మామిడాల కరుణాకర్, చిలగాని అశోక్ కుమార్, గట్టు రమేష్‌లతోపాటు ప్రాథమిక సభ్యులు సిరిపురం రాఘవులు, పులి గోపికృష్ణ, వేముల రమేష్, మిట్టపల్లి తిరుపతి, బూర మోహన్, పి.కుమారస్వామి, ఎల్లె రమాదేవి, ఎన్.రాజు తదితరులున్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌లో విజయం సాధించిన బంధనకల్ జట్టు

*ముస్తాబాద్, ప్రభాతవార్త.*





ముస్తాబాద్ మండలం బంధనకల్ గ్రామంలో గుర్రపు నారా గౌడ్ జ్ఞాపకార్థం మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ టోర్నమెంట్ ఫైనల్స్ లో ముస్తాబాద్ జట్టు, బంధనకల్ జట్టు తలపడ్డాయి. ఈ పోటీల్లో బంధనకల్ జట్టు విజయం సాధించింది. విజయం సాధించిన బంధనకల్ జట్టులో చిగురు మహేందర్, తుపాకుల సాయి, కస్తూరి అనిల్ రెడ్డి, రాయం ప్రవీణ్, ఎండి.సద్దాం, ఎండి.షాదుల్, తుమ్మ వంశీలున్నారు. కాగా విజయం సాధించిన, రన్నర్‌గా నిలిచిన జట్లకుట్రోఫీతోపాటు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ కస్తూరి కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ గుర్రపు నారా గౌడ్ బంధనకల్ గ్రామానికి ఎనలేని సేవ చేశారని, వారు ఇప్పుడు భౌతికంగా మన మధ్య లేకపోయిన వారు చేసిన సేవ కార్యక్రమాలు, వారు చేసిన పనులు గుర్తుగా ఉన్నాయని, వాటిని చూసినప్పుడల్లా నారా గౌడ్ గుర్తుకు వస్తారని అన్నారు.

## బ్యాంక్‌లో ఇన్సూరెన్స్‌ని సద్వినియోగం చేసుకోవాలి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



*చందుర్తి, ప్రభాతవార్త.*

ఖాతాదారులు బ్యాంక్‌లో ఇన్సూరెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలం మూడపల్లి గ్రామానికి చెందిన నేతికుంట అనిల్ గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, వేములవాడ గాయత్రి బ్యాంక్‌లో సేవింగ్ ఖాతాపైన ప్రమాద బీమా సౌకర్యం ఉండటంతో లక్ష రూపాయల చెక్‌ను బ్యాంక్ ఏజిఎం సిహెచ్.వంశీకృష్ణ, బ్యాంక్ మేనేజర్ గజేంద్ర చేతుల మీదుగా బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గాయత్రి బ్యాక్ వారు సేవింగ్ ఖాతాపైన ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పిస్తూ ప్రమాదబీమా వర్తింపజేయడం అభినందనీయమని అన్నారు. గాయత్రి బ్యాంక్ ఏటిఎం ద్వారా 24గంటలు నగదు సేవలందించడం మంచి కార్యక్రమం అన్నారు. గ్రామీణ ప్రాంతంలో బ్యాంక్ కరస్పాండెంట్లను నియమిస్తూ ఖాతాదారులకు సేవలందించడం కూడా మంచి కార్యక్రమం అన్నారు. ఏజిఎం వంశీకృష్ణ, బ్రాంచి మేనేజర్ గజేంద్రలు మాట్లాడుతూ వినియోగదారులకు మైక్రో ఏటిఎం, ఏఇపిఎస్ ద్వారా నగదు లావాదేవీలను అందించడం జరుగుతుందని, ఎఈపిఎస్ ద్వారా ఖాతాలు కూడా తెరవడం జరుగుతుందని, బంగారంపై గ్రాముకు 4వేల రుణం ఇవ్వడం జరుగుతుందని, గ్రామాల్లో బ్యాంకింగ్ కరస్పాండెంట్లను నియమించి, అన్ని రకాల సేవలను గ్రామాల్లో అందజేయడం జరుగుతుందనిఅన్నారు. బ్యాంక్‌లో ఉచితంగా ఖాతాలను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గాయత్రి బ్యాంక్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## జనగామలో కూలిపోయిన వంతెనను వెంటనే పునర్నిర్మాణం చేపట్టాలి

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



రామగుండం కార్పొరేషన్ 9వ డివిజన్ పరిధిలోని జనగామలో గోదావరి వరదల కారణంగా కూలిపోయిన వంతెనను వెంటనే పునర్నిర్మాణం చేపట్టాలని సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్ సింగరేణి యాజమాన్యంను, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జనగామలో కూలిన వంతెనను వారు పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. 2022లో భారీ వర్షాల కారనంగా గోదావరి నదికి వరదలు రావడంతో ఈ వంతెన కూలిపోయిందని పేర్కొన్నారు. ఇప్పటి నుంచి ఇప్పటి వరకు వంతెన పునర్నిర్మాణం చేపట్టలేదని అన్నారు. నిర్మాణం నిధులు మంజూరైన అయిన ఇప్పటి వరకు చేపట్టకపోవడం సరికాదని, దీంతో నిధులు మళ్లీపోయే అవకాశం ఉంటుందని, ప్రజలు, రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ఎమ్మెల్యే స్పందించిన కూలిన వంతెనను పునర్నిర్మాణం చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జనగామ కార్యదర్శి తోడుపునూరి రమేష్ కుమార్, తాళ్లపల్లి మల్లయ్య, గుంపుల కుమారస్వామి, జైపాల్ రెడ్డి, కల్వల జగన్ తదితరులున్నారు

# పెద్దపల్లి వార్త

## సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్‌కు

**ఏఐటియుసి ఎస్‌అండ్‌పిసి నూతన ఫిట్ కమిటీ పరిచయం**



*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*

సింగరేణి ఆర్జీ 2 సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్‌కు ఏఐటియుసి ఏరియా ఎస్‌అండ్‌పిసి నూతన ఫిట్ కమిటీని బ్రాంచి కార్యదర్శి జిగురు రవీందర్ ఆధ్వర్యంలో బుధవారం పరిచయం చేశారు. అడ్వయిజర్‌గా ఇ.కొమురయ్య, ఫిట్ సెక్రటరీగా ఎ.నర్సయ్య, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీగా డి.లచ్చయ్య, రిలీవ్ ఎ ఇన్‌ఛార్జిగా శ్రీనివాస్, రిలీవ్ బి ఇన్‌ఛార్జిగా బి.రవికుమార్, రిలీవ్ సి ఇన్‌ఛార్జిగా రాజకుమార్, కమిటీ డెలిగేట్స్‌గా డి.సురేష్, కనకయ్య, కె.రాములను ఈ సందర్భంగా ఆర్జీ 2 సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్‌కు పరిచయం చేశారు. కార్యక్రమంలో బ్రాంచి సహాయ కార్యదర్శి బి.శ్యాంసన్, ఓసిపి 3 ప్రాజెక్ట్ సెక్రటరీ ఎజ్జె రాజయ్య తదితరులున్నారు.

## బెస్ట్ యోగా మాస్టర్ నేషనల్ అవార్డుకు ఎంపికైన బోడ జబ్బార్ లాల్



*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*

బెస్ట్ యోగా మాస్టర్ నేషనల్ అవార్డు 2024 సంవత్సరానికి గాను యోగా గురువు బోడ జబ్బార్ లాల్ ఎంపికయ్యారు. అవార్డు సెలక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్, బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ ఈమేరకు బుధవారం అవార్డు ఆహ్వాన పత్రాన్ని హైదరాబాద్‌లోని అకాడమీ జాతీయ కార్యాలయంలో అందజేశారు. ఫిబ్రవరి 11న ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో నిర్వహించే బహుజన రైటర్స్ 7వ సౌత్ ఇండియా కాన్ఫరెన్స్ సందర్భంగా బెస్ట్ యోగా మాస్టర్ నేషనల్ అవార్డును అందజేయనున్నట్లు తెలిపారు. ఈ అవార్డు లెటర్ అందజేసిన వారిలో బిఎస్ఎ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎం.గౌతమ్, రాష్ట్ర కో ఆర్డినేటర్ హనుమండ్ల విష్ణు, అవార్డు సెలెక్షన్ కమిటీ మెంబర్ బాదె వెంకటేశం తదితరులున్నారు.

## సర్పంచ్‌ల ఆత్మీయ సమ్మేళనం

*సుల్తానాబాద్, ప్రభాతవార్త.*



సర్పంచ్‌ల ఆత్మీయ సమ్మేళనం బుధవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపిపి పొన్నమనేని బాలరాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ నెల 31తో ముగుస్తున్న సందర్భంగా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, సర్పంచ్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామాలలో చేసిన సేవలను, అభివృద్ధి పనులను కొనియాడారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శశికళ, గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

# అయోధ్య శ్రీరామ అక్షింతల పంపిణీ

చింతపల్లి, ప్రభాతవార్త:
చింతపల్లి మండలంలోని వింజమూరు గ్రామంలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్య శ్రీరాముని అక్షింతలు ఇంటింటికి పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం గ్రామంలోని ఆంజనేయ శివాలయ స్వామి దేవాలయంలో గ్రామ పెద్దలచే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డప్పు చప్పులతో భజన కార్యక్రమములతో గ్రామంలోని పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. అయోధ్య శ్రీరామమందిర అక్షింతలను, రామమందిర ఫోటో, కరపత్రమును ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పురోహితులు నరసింహా వర్మ గొడుగు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. అయోధ్య నుండి వచ్చిన శ్రీరాముని పూజిత అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేయడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామన్నారు. ఆ శ్రీరాముని ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుభిక్షంగా, సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యాచార రంగయ్య, మాజీ సర్పంచ్ కర్నాటి శ్రీను, కండెక్టర్ మోహన్, మిడిదొడ్డి యాదయ్య, గండికోట శీను, జగన్ చారి, నాగిళ్ల పెద్ద బాలయ్య, బండ్ల శివ, యాచారం శివ, మనుకుంట్ల నరసింహ, యాచారం మహేష్, దండేట్కర్ నరసింహ, యాచారం బాలకృష్ణ, యాచారం జగన్, యాచారం పెద్ద మల్లయ్య, విట్టల్ రెడ్డి, ఏర్పుల మల్లేష్, అరెకంటి జంగయ్య, గణేష్, నాగిళ్ల రమేష్, శ్రీరామ భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు గురించి కెటిఆర్ మాట్లాడడం సిగ్గుచేటు

గుర్రంపోడ్, జనవరి 17, ప్రభాతవార్త:
సర్పంచ్ పెండింగ్ బిల్లుల గురించి గళం విప్పుతానని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తానని మాజీ మంత్రి కెటిఆర్ మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ గుర్రంపోడ్ మండల అధ్యక్షులు కొత్త నాగరాజు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ పదేళ్ళు అధికారంలో ఉండి సర్పంచ్‌లు చేసిన పనులకు బిల్లులు మంజూరు చేయకుండా అప్పులపాలు చేసింది మీ ప్రభుత్వమే కదా అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వంలోఉన్నన్ని రోజులు గుర్తుకు రాని సర్పంచ్‌లు మీకు ఇప్పుడు గుర్తొచ్చారా అని ఆయన అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల ప్రజల్ని మోసం చేసింది కాబట్టే ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని గెలిపించుకున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నిండా రెండు నెలలు కాలేదు అప్పుడే మీ నోర్లు లేస్తున్నాయంటే అది మీ విజ్ఞతకే వదిలేస్తున్నమన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ పార్టీ నెరవేర్చుతుందని అందులో బిఆర్ఎస్ నాయకులకు సందేహం అవసరం లేదని ఆయన ఎద్దేవా చేశారు.



# అయోధ్య రాముడు అందరికి ఆదర్శం : శివరామకృష్ణ

నాగార్జునసాగర్, జనవరి 17, ప్రభాతవార్త:
అందరికీ అయోధ్య శ్రీరాముడు ఆదర్శనీయుడు అని ఆర్ఎస్ఎస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ శివరామకృష్ణ అన్నారు. భారతీయ సంస్కృతిక సనాతన ధర్మాలతో ముడిపడి ఉన్నదని అన్నారు. పైలాన్ కాలనీ కోదండ రామాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ అయోధ్య రామ మందిరంలో 22వ తేదీన జరుగు చున్న బాల రామ విగ్రహ ప్రతిష్ట దాని విశిష్టత ఆరోజు నిర్వహించాల్సిన కార్యక్రమాలను వివరించారు. ఆరోజు అయోధ్యగా జరుగు కార్యక్రమానికి దేశవ్యాప్తంగా లక్షలాదిమంది అయోధ్య బాలరామ ప్రతిష్ట కార్య క్రమంలో పాల్గొనుచున్నారు. అదేవిధంగా మన ఊరిలో మన రామ భక్తులందరూ శ్రీ కోదండ రామాలయం ఈ వేడుకను ఘనంగా నిర్వహించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వెంకట శివకుమార్‌శర్మ, కౌన్సిలర్ రమేష్ జి, బాలాజీ రాములు, మల్లికార్జునరావు, శ్రీనివాసరావు, సాయి, నరసింహారావు, సత్యనారాయణ రెడ్డి, శ్రీను, యోగేష్, చేతన్, గోపి, వివేక్వర్ధన్, సాయి తదితరులు పాల్గొన్నారు.



# ముగ్గులు తెలుగు సంస్కృతికి ప్రతీకలు : ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్

కేతేపల్లి, జనవరి 17, ప్రభాతవార్త:



ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ ముగ్గులు తెలుగు సంస్కృతికి సాంప్రదాయాలకు ప్రతీకలు అని కేతేపల్లి ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ అన్నారు. కేతేపల్లి మండల కేంద్రంలో మైక్లోజ్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలో పాల్గొని మాట్లాడారు. కేతేపల్లి సర్పంచ్ జటంగి ముత్తమ్మ మాట్లాడుతూ మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం ఆనందదాయకం అన్నారు. విజే తలకు బహుమతులతో పాటు పోటీలో పాల్గొన్న వారందరికి బహుమతులు అందించామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు గ్రామ మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణం కోసం భూరి విరాళం

బీబీనగర్, జనవరి 17 ప్రభాతవార్త
బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ మూల విరాట్ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ రాజ గోపురం-విమాన గోపురం, ఇతర కట్టడాల కోసం హైదరాబాద్‌లోని చంపాపేటకు చెందిన ప్రొద్దుటూరి రవీందర్‌గుప్తా- రమాదేవిల దంతపలు తమవంతు విరాళంగా సమకూర్చిన రూ.లక్షా 116లను ఆలయ కమిటీ ప్రతినిధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ రావమల్ల శ్రీనివాసులు, ధర్మకర్తలు బచ్చు అశోక్ గుప్తా, డబ్బీకార్ రాజేశ్వర్, ఆర్గనైజర్ మడుపు రాకేష్ తదితరులున్నారు. ఆలయ నిర్మాణం కోసం విరాళాన్ని అందజేసిన దాతలను అభినందించారు.



# ఎమ్మార్పిఎస్ భక్తులాపురం గ్రామశాఖ అధ్యక్షుడిగా ఇరుగు రమేష్ మాదిగ

పెన్‌పహాడ్,17జనవరి,ప్రభాతవార్త:



ఎమ్మార్పిఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య, మాదిగ ఆదేశాల మేరకు సూర్యాపేట నియోజకవర్గం పెన్‌పహాడ్ మండలం భక్తులపురం గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామశాఖ అధ్యక్షులుగా ఇరుగు రమేష్ మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పల్లేటి లక్ష్మణ్ మాదిగ నియామక పత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ మేడి పాపన్న నాయకత్వంలో సంఘాన్ని గ్రామ గ్రామాన బలోపేతం చేస్తామన్నారు. మాదిగల హక్కులకై మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఏబిసిడి వర్గీకరణ లక్ష్యంగా పాపన్న నాయకత్వంలో ప్రతి గ్రామం నుండి ఉద్యమంలో భాగస్వాములు అవుతామన్నారు. డప్పు కొట్టే మాదిగనుండి చెప్పు కుట్టే మాదిగకు ప్రభుత్వం 5వేల రూపాయల పెన్షన్ మంజూరు చేసేవరకు పాపన్న నాయకత్వంలో ఉద్యమం కొనసాగిస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుక జానయ్య మాదిగ, గ్రామ ప్రధాన కార్యదర్శి నెమ్మాది సతీష్ , రామకృష్ణ, శివ , లోకేష్, నాగార్జున, శరత్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు బైక్‌పై నుండి పడి వ్యక్తి మృతి

ఆత్మకూరు,17జనవరి,ప్రభాతవార్త:



బైక్‌పై నుండి పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం మండల పరిధిలోని నెమ్మికల్ గ్రామ శివారులో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా రాయినిగూడెం గ్రామానికి చెందిన బల్లోజు రామాంజాచారి సూర్యాపేట మున్సిపాలిటీనందు ఔట్‌సోర్సింగ్ కింద ఎలక్ట్రీషిన్‌గా పని చేస్తున్నాడు. మున్సిపాలిటీనందు తన విధులు ముగించుకుని తన అత్తగారి గ్రామమైన కందగట్లకు వెళ్లి తిరుగు ప్రయాణంలో సుమారు 7:30 సమయంలో నిమికల్ గ్రామ శివారులోని కాటమయ్య గుడి వద్ద బైక్ అదుపుతప్పి పక్కనే ఉన్న కాలువలోకి పడిపోయింది.ఈ ఘటనలో రామాంజాచారి మృతి చెందాడు.మృతుడి భార్య రజిత ఫిర్యాదు మేరకు ఎస్ఐ వెంకటరెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.మృతుడికి ఇద్దరు కుమారైలు ఉన్నారు.

# ముత్యాల లచమ్మ మృతి బాధాకరం

...శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్,రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్



చందంపేట,17జనవరి,ప్రభాతవార్త:
చందంపేట మండలం కంబాలపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ముత్యాల సర్వయ్య తల్లి ముత్యాల లచమ్మ మృతి బాధాకరం అని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి,నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్,రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్‌లు అన్నారు. కంబాలపల్లి గ్రామంలో లచమ్మ దశదిన కార్యక్రమంలో వారు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.లచమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి బ్యాంక్ ఖాతాదారుని కుటుంబానికి లక్షల రూపాయ చెక్ అందజేత

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ పట్టణంలోని గాయత్రి బ్యాంక్ ఖాతాదారుడు నేతికుంట అనిల్ ప్రమాదవశాత్తు మృతి చెందడంతో కుటుంబానికి గురువారం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా బ్యాంక్ మేనేజర్ వంశీకృష్ణ లక్ష రూపాయల చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖాతాదారుల కనీస డిపాజిట్ ద్వారానే ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పిస్తూ సేవలందిస్తున్న గాయత్రి బ్యాంక్ మరింతముందుకు వెళ్లాలని అన్నారు. ఎటిఎంలలో డబ్బులు ఎల్లవేళలా అందుబాటులో ఉంచడం ద్వారా ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ గజేంద్ర తదితరులున్నారు.

## కల్లు మండువాలో దొంగల బీభత్సం

ముస్తాబాద్, ప్రభాతవార్త.







ముస్తాబాద్ మండలంలోని చికోడు గ్రామంలోని కల్లు మండువాలో దొంగలు బీభత్సవం సృష్టించారు. కల్లు మండువాలో గల దాదాపు 40వేల రూపాయల ఖరీదు గల కల్లు లోట్లు (కల్లు కుండలను పగల గొట్టారు. అంతేగాకుండా దగ్గరలో ఉన్న రేణుక ఎల్లమ్మ గుడిలో కూడా దొంగతనం జరిగింది. దీంతో పాటు సమీపంలో ఉన్న పొల్లాల్లోని మిరుపకాయలతోపాటు దగ్గరలోని గొర్రెల మందలో నుంచి గొర్లను ఎత్తుకెళ్లారు. దాదాపుగా లక్ష రూపాయల వరకు నష్టం జరిగిందని గౌడ సంఘం గీత కార్మికులు తెలిపారు. అంతేగాకుండా ఇది ఆరంభం మాత్రమే అంటూ హెచ్చరికలు చేయడం కూడా జరిగిందని, దీని వెనుక పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని గీత కార్మికులు తెలిపారు.

## రానున్న 21 రోజుల హుండీ ఆదాయం 2కోట్ల 52లక్షల 29వేలు

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి 21 రోజుల హుండీలను గురువారం ఆలయ ఓపెన్ స్లాబ్‌పై లెక్కించారు. 2 కోట్ల 52లక్షల 29వేల 580 రూపాయల నగదు రాగా, 287.1మిల్లి గ్రాముల బంగారం, 13 కిలోల 280 గ్రాముల వెండి సమకూరిందని ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్ తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ పర్యవేక్షకులు, ఆలయ ఉద్యోగులు శివరామకృష్ణ, భజన మండలి, పలు స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

## పాత గొడవ మనస్సులో పెట్టుకొని దాడికి పాల్పడ్డారని ఫిర్యాదు

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం లక్కారం గ్రామానికి చెందిన మంజూల శ్రీనివాస్ తమపై అదే గ్రామానికి చెందిన కొందరు పాత గొడవ మనస్సులో పెట్టుకొని దాడికి పాల్పడ్డారని ముత్తారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ నెల 16న సాయంత్రం వేళ వీరగోని రాజేశం కూతురు గొట్ల ముక్కుల సౌజన్య అనే ఆమె తమ ఇంటి ముందు ఉన్న షాప్‌కు వచ్చి వెళ్లిందని, ఈ క్రమంలో తాను ఇంట్లోకి వెళ్లడాన్ని గమనించి సౌజన్య తన తల్లి వీరగోని భాగ్యమ్మ, వీరగోని రాజమ్మ ముగ్గురు కలిసి పాత గొడవలను మనస్సులో పెట్టుకొని ఇంటి ముందుకు వచ్చి నానా బూతులు తిట్టారని, ఆపై ఇంటిపై కంకర రాళ్లు విసిరారని, రాత్రి సమయంలో నా భర్త శ్రీనివాస్ ఇంటికి రాగా, అది చూసి వీరగోని శ్రీనాథ్, వీరగోని రాజేశం, విజయ్, వీరగోని శేఖర్, వీరగోని శివ, వీరగోని భాగ్యమ్మ, గొట్టిముక్కుల సౌజన్య, రాజమణి, తమ ఇంట్లోకి వచ్చి నానా బూతులు తిట్టడమే కాకుండా, దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని, తన కొడుకు సిద్ధార్థ దీన్ని ఫోన్‌లో వీడియో తీస్తుండగా, శ్రీనాథ్ ఫోన్ గుంజుకున్నాడని తెలిపారు. అక్కడే ఉన్న కొందరువ్యక్తులు గొడవను ఆపి, గాయ పడ్డ తమను ఆసుపత్రికి తరలించారని, దాడికి పాల్పడ్డ వారి నుంచి తమకు ప్రాణ భయం ఉందని తెలిపారు. దాడికి పాల్పడ్డ వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్ తెలిపారు. బుధవారం పట్టణంలోని 14వ,15వ వార్డులలోని బోయవాడ, మార్కండేయ ఆలయం దగ్గర కేం ద్ర ప్రభుత్వ పథకమైన వికసిత్ భారత్ సంకల్ప యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు, ఆయుష్మాన్ భారత్, పిఎం విశ్వకర్మ యోజన, ముద్ర లోన్, కిసాన్ క్రెడిట్ కార్డు, ఉజ్వల కాంగ్రెస్ సిలిండర్, కిసాన్ నిధి కింద రైతులకు సంవత్సరానికి రూ.6వేల చొప్పున కేం ద్ర ప్రభుత్వం అందించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్క పథకాన్ని నిరుపేదలకు అందించాలని ప్రధాని మోడీ ఆశయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్పి బ్యాంక్ ఆఫీసర్స్, హెల్త్ డిపార్ట్‌మెంట్, అంగన్‌వాడీలు, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద చెరువు, చెక్‌డ్యాంల మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ జువ్వాడికి వినతి



మెట్‌పల్లి - ప్రభాతవార్త :మండలంలోని ఆత్మకూర్ గ్రామ పంచాయితీ పరిధిలోని పెద్ద చెరువు మత్తడి మరమ్మత్తులు, పెద్దవాగుపై నిర్మించిన చెక్ డ్యాం లీకేజి మరమ్మత్తులు చేపట్టడానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావుకు ఆత్మకూర్ గ్రామ ప్రజలు, రైతులు కలిసి విన్నవించి బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ మరమ్మత్తులకు సంబంధించిన నిధులు మంజూరు చేసి చెక్‌డ్యామ్ లీకేజి ఆపాలని చెక్ డ్యామ్ పక్కన ఉన్న రోడ్ కోతకు గురి కాకుండా చేయాలని కోరారు. దుబాలా వాగులో కొత్త చెక్ డ్యామ్ మంజూరు చేయమని కోరారు. అలాగే వరద కాలువ నుండి లిఫ్ట్ ద్వారా పెద్ద చెరువు నింపడానికి లిఫ్ట్ మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిలివేరి దిలిప్, నేరెళ్ళ శ్రీను, కనాకట్టు శేఖర్, కుంట బాలరాజు, మాసం రాజం, కుంట కోలాల నర్సారెడ్డి, పసుల నర్సయ్య, గంగారెడ్డి, కాటిపెల్లి ప్రతిప్, కాటిపెల్లి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడి కుటుంబాన్ని పరామర్శించిన జువ్వాడి

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



పట్టణానికి చెందిన నక్క కళ్యాణ్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం, మాజీ సర్పంచ్ పూదరి నర్సాగౌడ్, శేఖ్, మహ్మద్, బుర్ర మహేందర్, తదితరులున్నారు.

## పెద్దాపూర్ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్

జూలపల్లి,ప్రభాతవార్త :



జూలపల్లి మండలం పెద్దపూర్ గ్రామంలో బుధవారం రోజున కల్లేపేల్లి నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో గ్రామస్థయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ బిఆర్‌ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కల్లేపేల్లి లింగయ్య హాజరయ్యారు. ఈ టోర్నమెంట్ మొదటి బహుమతి గెలిచిన విజేత మల్లారపు రాజు,రెండో బహుమతి విజేత చొప్పరి అనిల్,మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ విజేత మామిడిపెల్లి సురేందర్,బెస్ట్ బౌలర్ విజేత,కల్లేపెల్లి సురేందర్ నిలిచారు. ఈ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు కల్లేపేల్లి లింగయ్య చేతుల మీదుగా ప్రైజ్ మనీ,ట్రోఫీ నీ అందించడం జరిగింది.

## వైభవంగా శ్రీ మల్లికార్జునస్వామి నాగవెల్లి పట్నం

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం లాలపెల్లె గ్రామంలోని శ్రీ మల్లికార్జునస్వామి దేవాలయంలో బుధవారం నాగవెల్లి పట్నం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఒగ్గు కళాకారుల మంత్రోచ్చరణల మధ్య భక్తులు బోనాలు సమర్పించి రంగురంగుల ముగ్గులతో నాగవెల్లి పటాన్నివేసి దేవతామూర్తులు అగ్నిగుండం ప్రదేశం తర్వాత నాగవెల్లి పట్నాన్ని నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ మల్లికార్జునస్వామి దేవాలయాన్ని బంతి పూలతో అందంగా ముస్తాబు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై శ్రీ మల్లికార్జునస్వామి నాగవెల్లి పట్నాన్ని తిలకించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ గుర్రం మల్లారెడ్డి తెలిపారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, నాగవెల్లి పట్నానికి హాజరై భక్తుల్ని చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సింగిరెడ్డి ఎల్లవ్వ,రాజేశ్వర్‌రెడ్డి,ఆలయ చైర్మన్ గుర్రం మల్లారెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు సామ రాజేశ్వర్‌రెడ్డి,పెద్ది రాజేశం,బద్దం మల్లారెడ్డి,కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి,మహిపాల్‌రెడ్డి,ఏలేటి మల్లారెడ్డి,లత తో పాటు నాయకులు తిరుమల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, రామయ్య, తిరుపతిరెడ్డి, లత, భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన ఉండాలి

**- ఎంపిపి చిలుక రవీందర్**

**చొప్పదండి ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని ఎంపిపి చిలుక రవీందర్ అన్నారు. ఈ మేరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని డా.బి.ఆర్. అంబేద్కర్ సమావేశ మందిరంలో కేంద్ర పథకాలపై అవగాహన సదస్సు, పోస్టల్ సూపరిండెంట్ శివాజి ఆధ్వర్యంలో నార్త్ డివిజన్‌లోని ఎండపల్లి, చొప్పదండి సబ్ ఆఫీస్ ఉద్యోగులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పోస్టాఫీస్ తపాల జీవితభీమా ఇండియా పోస్టు పెమెంట్ బ్యాంకు ఖాతా, గ్రామీణ తపాల జీవిత భీమా, సెవింగ్స్ బ్యాంకు ఖాతా, రిక్కరింగ్ డిపాజిట్ ఖాతా, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన, టైమ్ డిపాజిట్ ఖాతా, నెలసరి ఆదాయ పథకం ఖాతా లాంటి పథకాలు ఉన్నాయని తెలిపారు.



ఈ కార్యక్రమంలో చొప్పదండి సబ్ పోస్టుమాస్టర్ రమేష్, ఐపిపి మేనేజర్ రాజేష్, మెయిల్ ఓవర్‌సిస్ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రికి ఫెన్సిల్ ఆర్ట్ ఫోటో అందించిన ఆదర్శ విద్యార్థి

**-అభినందించిన కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్**

**-హర్యానాలో ఐఐఎస్ఎఫ్-2023లో పాల్గొన్న ఆదర్శ విద్యార్థి**

*కాటారం, జనవరి 17, ప్రభాతవార్త*



హర్యానాలోని ఫరీదాబాద్‌లో ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్(ఐఐఎస్ఎఫ్)-2023 ప్రారంభోత్సవంలో కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్రసింగ్‌కు బుధవారం కాటారం ఆదర్శ హైస్కూల్ విద్యార్థి అద్నాన్ పెన్సిల్‌తో మంత్రి చిత్రాన్ని గీసి ఆయనకు అందజేశారు. దీంతో మంత్రముగ్దులైన కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ విద్యార్థి అద్నాన్‌ను, గౌడ్ టీచర్ మడక మధులను ప్రత్యేకంగా అభినందించారు. సైన్స్ టెక్నాలజీ రంగంతో పాటు చిత్రలేఖనంలో రాణించాలని విద్యార్థిని ఆశీర్వదించారు. జనవరి 17నుండి 21వరకు హర్యానాలో జరుగుతున్న ఐఐఎస్ఎఫ్-2023లో ఆదర్శ హైస్కూల్ విద్యార్థి అద్నాన్, గైడ్ టీచర్ మధు, జిల్లాకు చెందిన మరో నలుగురు విద్యార్థులతో కలిసి పాల్గొంటున్నారు. జిల్లాకు చెందిన విద్యార్థి అద్నాన్ ప్రతిష్టాత్మకమైన ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌లో పాల్గొనడంతో పాటు కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ అభినందనలు పొందడం పట్ల డిఈఓ రాంకుమార్, జిల్లా సైన్స్ ఆఫీసర్ బర్ల స్వామి, ఎంఈఓ దేవా నాయక్, ఆదర్శ విద్యాసంస్థల ఛైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేశారు.

# వైభవోపేతంగా అయ్యప్ప మహాపడిపూజ

**మాజీ కార్పొరేటర్ గురుస్వామి యెలుగం శ్రీనివాస్**

**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్**

గ్రేటర్ వరంగల్ మహానగరం కొత్తవాడ 23వ డివిజన్‌లోని ప్రసన్నాంజనేస్వామి దేవాలయంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకుని ఉత్తరాయణంలో శబరిమలైలో అయ్యప్ప మకర జ్యోతి దర్శనం ఇచ్చే శుభ సమయానికి శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆల యంలో సాయంత్రం 6.30లకు అయ్యప్ప జ్యోతిని వెలిగించి మహపడి పూజ నిర్వహించారు. మాజీ కార్పొరేటర్, గురుస్వామి యెలుగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో వైభవంగా పూజలు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో హరి హర పుత్ర అయ్యప్ప పడి దీపా లంకరణ, పూలాభిషేకం, అర్చనలు, శరణుఘోష, భజనలతో పుర వీధులు మారుమోగాయి. అనంతరం భక్తులకు ప్రత్యేక





నైవేద్యం అరవణ్ణం, అల్పాహారం వితరణ చేశారు. ఈ ఆలయంలో ప్రతి సంవత్సరం మకర జ్యోతి దర్శనంతో మహా పడిపూజ జరుపుకోవడం అనవాయితీ అయింది. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ భక్త బృందం సేవకుల నేతృత్వంలో నిర్వహించారు. ఈ పూజలో కంభంపాటి కుమారస్వామి, ఎల్పుల అంజన్న, మాధవి, బండి సంజీవ్, యెలుగం వెంకటమల్లు, వీరస్వామి, పి.సాంబయ్య, ఎ.సంపత్, కె.సంపత్, చిన్న శ్రీనివాస్, అయ్యప్ప భక్త మండలి, సాయిబాబా భజన మండలితో పాటు ఆలయ పూజారులు, కిరణ్ శర్మ, మోతుకూరి సారంగపాణి శర్మ, గజ్జెల రాజ్‌కుమార్ శాస్త్రి సంయుక్తంగా నిర్వహించిన పడి పూజల్లో పెద్ద ఎత్తున కన్నెస్వాములు, అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# ప్రజాదరణ పొందుతున్న పత్రిక వార్త

**- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి**

*పరకాల, జనవరి 17, ప్రభాతవార్త*

సంచలన కథనాలతో తెలుగు రాష్ట్రాల్లో వార్త దినపత్రిక ఎంతో ప్రజాదారణ పొందుతుందని పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి హన్మకొండలోని ఆయన నివాసంలో వార్తదినపత్రిక 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ oప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో పత్రికలు నిరంతరం కృషి చేయాలని అన్నారు. నేటి సమాజంలో పత్రికల పాత్ర కీలకమైందని, వాటికి స్వేచ్చ ముఖ్యమన్నారు. పత్రికల్లో పనిచేసే జర్నలిస్టులకు పత్రికలకు కూడా స్వేచ్ఛ ఉండాలని ఆయన అన్నారు. ఎవరికి భయపడకుండా నిర్భయంగా నిస్సంకోచంగా వార్తలు రాసి నిజానిజాలను నిగ్గు తేల్చాల్సిన అవసరం ఉందన్నారు. వార్త దినపత్రిక తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిందన్నారు. నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజల పక్షాన నిలబడిన పత్రిక వార్త దినపత్రిక అన్నారు. ఈ సందర్భంగా వార్త దినపత్రిక యాజమాన్యానికి, విలేకరులకు రేవూరి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా బ్యూరో సోమిడి అంజన్‌రావు, ఆర్‌సి ఇంచార్జి నేరేళ్ళ పరుశురామ్, పాత్రికేయులు బొమ్మ అశోక్, శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.



# అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలి

**-ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్**

*మరిపెడ,జనవరి17,ప్రభాతవార్త*

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామ చంద్రు నాయక్ అధికారులను ఆదేశించారు. బుధవారం మండలకేంద్రంలో ఎంపిడివో కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపిపి గుగులోతు అరుణ రాంబాబు అధ్యక్షతన జరిగిన సమండల సర్వ సభ్య సమావేశానికి ఎమ్మెల్యే హాజరై మాట్లా డుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేద ప్రజ లకు అందేవిధంగా చూసే బాధ్యత గ్రామ కార్య దర్శులపై ఉందన్నారు. విధుల పట్ల అల సత్వం తగదన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు క్షేత్రస్థాయిలో పార్టీలక తీతంగా అందజే యాల న్నారు. ప్రభుత్వ ధవా ఖానాలో ప్రసవాల సంఖ్య పెంచా లన్నారు. అధికారులు అందు



బాటులో ఉండి ప్రజలకు సేవ చేయా లన్నారు. అందు బాటులో లేని అధికారులపై శాఖపైరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశానికి అధికారులందరూ తప్పకుండా హాజరు కావా లన్నారు. ప్రజలు సమస్యలపై ఫోన్ చేసినప్పుడు అధికారులు తప్పకుండా స్పందిం చాలని అప్పుడే వారికి అధికారులపై, సంక్షేమ పథకాలపై నమ్మకం కలుగుతుందన్నారు. ఉద్యానవనశాఖ చేపడుతున్న సబ్సిడీలపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అప్పుడే రైతులకు క్షేత్రస్థాయిలో లబ్ధిచేకూ రుతుంద న్నారు. ఈ సమావేశంలో జెడ్పిటిసి తేజావత్ శారధరవీందర్, ఎంపిడివో కేలోతు ధన్‌సింగ్, మాజీ ఒడిసిఎంఎస్ చైర్మన్ కే.మహేందర్‌రెడ్డి, మండలంలోని పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో తాగునీటి సమస్య లేకుండా చూడాలి

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**-మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ సమస్యలను వెంటనే పరిష్కరించాలి..**

**-మిషన్ భగీరథ, ఎండోమెంట్, డిఆర్డీఓ అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా..**

*గణపురం, జనవరి 17, ప్రభాతవార్త*

గ్రామాలలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు అన్నారు. బుధవారం మండలం లోని గాంధీనగర్ గ్రామ శివారులోని మిషన్ భగీరథ కార్యాలయంలో మిషన్ భగీరథ, ఎండో మెంట్, డిఆర్డీఓ అధికారులతో సమీక్ష సమా వేశాన్ని నిర్వహించారు. అనంతరం మిషన్ భగీరథ ప్లాంటును అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీ లించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమా వేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. రానున్న వేసవి కాలం, సమ్మక్క-సారక్క జాతర ఉన్నం దున మంచినీటి పైప్‌లైన్ లీకేజీ సమస్య లేకుండా చూడాలని, సమస్య ఉన్న చోటా అధికారులు వెంటనే పనులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా త్రాగునీటిని ఇచ్చేవిధంగా చేయాలని ఆదేశించారు. మిషన్ భగీరథ పంప్‌హౌజ్‌లో పని చేస్తున్న కార్మికులను 8గంటలు పనిచేసే విధంగా కాకుండా 12గంటలు పని చేపిస్తూ వారిని ఇబ్బంది పెడుతున్నారని, అలాంటిది మళ్లీ జరుగకుండా చూడాలని అన్నారు. ఉండవలసిన కార్మికుల కంటే తక్కువ మంది కార్మికులతో కాంట్రాక్ట్ లబ్ధిపొందే విధంగా చేస్తున్నారని అలాం టిది మళ్లీ జరుగకుండా చూడాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్సీ మాణిక్యాల రావు, డిఈలు పరమేశ్వరి, మధు, ఈఈ నిర్మల, ఏఈలు రంజిత్, ప్రశాంత్, గాంధీనగర్ సర్పంచ్ మాదం మమత-సుధాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీపాద క్రికెట్ కప్ విజేత మంథని వెంకిలెవెన్స్ జట్టు

### - విజేతలకు షీల్డును అందించిన శ్రీనుబాబు

**మంథని - ప్రభాతవార్త:** మంథని పట్టణంలో గత వారం రోజుల నుండి సంక్రాంతి పండుగను పురష్కరించుకుని నిర్వహిస్తున్న శ్రీపాద కప్ క్రికెట్ టోర్నమెంటు ఫైనల్ విజేతగా నిలిచిన మంథని వెంకిలెవెన్స్ జట్టుకు రన్నర్‌గా నిలిచిని చెక్‌దే జట్టుకు బుధవారం రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు సోదరుడు దుద్దిళ్ల శ్రీనుబాబు నగదు బహుమతితో పాటు షీల్డులను అందించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన ఈ శ్రీపాద కప్ క్రికెట్ టోర్నమెంటు ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅథితిగా పాల్గొన్న దుద్దిళ్ల శ్రీనుబాబు మాట్లాడుతూ విజేతగా నిలిచిన మంథని పోచమ్మవాడ టీం సభ్యులను అభినందించారు. అదేవిధంగా రన్నర్‌గా నిలిచిన చెక్‌దే టీం సభ్యులు మరోసారి విజేతగా నిలిచే విధంగా ప్రయత్నించాలన్నారు. యువత క్రీడలపట్ల ఆసక్తి ఉండాలని క్రీడల్లో రాణించటానికి ప్రయత్నించాలన్నారు. మంథనిలో క్రీడాకారులకు అన్ని రకాల సౌకర్యాల కోసం కోసం తమ సోదరుడు మంత్రి శ్రీధర్‌బాబు తగిన ఏర్పాట్లు చేస్తున్నాడని గ్రామీణ స్థాయిలో ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికితీయటానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. ఈ శ్రీపాద క్రికెట్ కప్ టోర్నమెంటును విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ విజేతకు రూ.1లక్ష నగదు బహుమతి, రన్నర్ జట్టుకు రూ.50వేల నగదు బహుమతిని శ్రీనుబాబు స్వయంగా అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు




అయిలి ప్రసాద్, డిసిసి అదికార ప్రతినిధి ఇనుముల సతీష్, మండల ప్రచార కన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్, కౌన్సిలర్లు పెంద్రు రమ సురేష్‌రెడ్డి, చొప్పకట్ల హన్మంతరావు, కాంగ్రెస్ నాయకులు బండారి ప్రసాద్ ఆజీంఖాన్, శశిభూషణ్‌కాచే, పేరవేన లింగయ్యయాదవ్, జమీల్‌అహ్మద్, రాంరాజశేఖర్, తోకల మల్లేశ్, మార్వాక నిహారిక, సోషల్‌మీడియా జిల్లా ఇంఛార్జీ ఆరెల్లి కిరణ్‌గౌడ్‌తో పాటు టోర్నమెంటు నిర్వాహకులు పోలు శివ, టి. రాజు, కెక్కెర్ల సందీప్, మార్వాక పుష్కర్‌రాజ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# వార్త క్యాలెండర్‌ను అవిష్కరించిన దుద్దిళ్ల శ్రీనుబాబు

**మంథని - ప్రభాతవార్త:** వార్త దినపత్రిక 2024 సంవత్సరం క్యాలెండర్‌ను బుధవారం మంథనిలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు దుద్దిళ్ల శ్రీనుబాబు అవిష్కరించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన కార్య క్రమంలో పాల్గొన్న శ్రీనుబాబు వార్త క్యాలెండర్‌ను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వార్త ఆర్సీ ఇంఛార్జీ కొమురోజు చంద్రమోహన్, రూరల్ రిపోర్టర్ గువ్వల రమేష్, మండల పార్టీ అద్యక్షుడు అయిలి ప్రసాద్, డిసిసి అదికార ప్రతినిది, మంథని డివిజన్ మీడియా కన్వీనర్ ఇనుముల సతీష్, మండల ప్రచార కన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్, కౌన్సిలర్లు పెంద్రు రమ సురేష్‌రెడ్డి, చొప్పకట్ల హన్మంతరావు, కాంగ్రెస్ నాయకులు భండారి ప్రసాద్ ఆజీంఖాన్, శశిభూషణ్‌కాచే, పేరవేన లింగయ్యయాదవ్, జమీల్‌అహ్మద్, రాంరాజశేఖర్, తోకల మల్లేశ్, మార్వాక నిహారిక, సోషల్‌మీడియా జిల్లా ఇంఛార్జీతో పాటు



# ప్రజల రక్షణ, భద్రతయే పోలీసు బాధ్యత





### - నేరాల నియంత్రణలో ప్రజలు భాగస్వామ్యం కావాలి
### - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**వేములవాడ, ప్రభాతవార్త:** ప్రజల రక్షణ, భద్రత పోలీసు బాధ్యతని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. వేములవాడ పట్టణ పరిధిలోని న్యూ అర్బన్ కాలనీలో గురువారం నిర్వహించిన కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో సరైన పత్రాలు లేని 13 ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోలను సీజ్‌చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు, నేరస్తులు, షెల్టర్ తీసుకొని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదని, యువత చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరూ కలిసి ఉండాలని, ప్రతీ వాహనదారుడు తమ తమ వాహనాలకు నెంబర్ ప్లేట్స్ కలిగి ఉండాలని అన్నారు. ప్రతీ ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మొబైల్ ఫోన్‌కు వచ్చే లింక్స్ ఓపెన్ చేయకూడదని, మీ ప్రమేయం లేకుండా మీ మొబైల్ ఫోన్‌కి వచ్చే ఓటిపి ఎవరికీ కూడా చెప్పవద్దని అన్నారు. ఒక వేళ సైబర్ మోసానికి గురైనట్లు మీరు గుర్తిస్తే వెంటనే 1930కి కాల్ చేయాలని అన్నారు. గంజాయి, జూదం లాంటి చెడు లాంటి చెడు వ్యసానాలకు దూరంగా ఉండాలని, కాలనీలో గంజాయి తగిన, విక్రయించిన నేరం అని, గంజాయికి సంబంధించిన సమాచారం ఉంటే పోలీసు వారికి సమాచారం అందించాలని అన్నారు. గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కొరకు సిసి, కెమరాలను అమర్చుకోవాలని, ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాలలో సిసి కెమరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్ర చారి, సిఐలు కరుణాకర్, కృష్ణ కుమార్, కిరణ్ కుమార్, ఎస్ఐలు పోలీసుసిబ్బంది ఉన్నారు.

# బైండోవర్ ఉల్లంఘన వ్యక్తి రూ.50 వేల జరిమాన

### - ఎస్సై డి.అంజనేయులు

**కోనరావుపేట,ప్రభాతవార్త:** బైండోవర్ ఉల్లంఘన చేసి మరల నేరాలకు,ఇసుక అక్రమ రవాణాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై డి.అంజనేయులు అన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నిమ్మపల్లి గొల్లపల్లికి చెందిన చేకుట దేవయ్యకు బైండోవర్ ఉల్లంఘన కింద రూ.50 వేల జరిమానను తహసీల్దార్ విజయ్‌ప్రకాష్‌రావు విధించారని పేర్కొన్నారు. సదరు వ్యక్తి ఆ జరిమానను ట్రేజరిలో జమా చేయడం జరిగిందన్నారు. దేవయ్యయ నిమ్మపల్లి మూలవాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా గత యేడాది సెప్టెంబర్ 4న పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఆరు నెలల పాటు ఎలాంటి నేరాలకు,అక్రమ రవాణాలకు పాల్పడకుండా సత్ప్రవర్తన కలిగి ఉండాలని తహసీల్దార్ ఎదుట బైండోవర్‌చేయడం జరిగిందన్నారు. కానీ వాటిని పాటించకుండా తిరిగి డిసెంబర్ నెలఖారున ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా పోలీస్‌లకు చిక్కిడంతో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. గతంలో చేసిన బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించిన ఘటనలో దేవయ్యకు జరిమాన విధించడం జరిగిందన్నారు. బైండోవర్ అయిన వ్యక్తులు సత్ప్రవర్తన ఉండాలని,లేకుంటే ఇలాంటి జరిమానలు చేయడంతో పాటు జైలు శిక్ష పడే అవకాశాలు ఉంటాయని ఎస్సై డి.అంజనేయులు పేర్కొన్నారు.




## ఫిబ్రవరి 6లోపు మైనారిటీ గురుకులాలలో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ఫిబ్రవరి 6లోపు మైనారిటీ గురుకులాలలో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెక్రటరీ టిఎంఆర్ఈఐ హైదరాబాద్ ఆదేశాల ప్రకారం విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల, కళాశాలలో 5వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశం పొందడం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే సమయంలో పాస్ పోర్టు సైజ్ ఫొటో, ఆధార్ కార్డు, జనన ధ్రువీకరణ పత్రం లేదా స్టడీ సర్టిఫికేట్, కుటుంబ ఆదాయ సర్టిఫికేట్, కులం సర్టిఫికేట్, సెల్ నెంబర్, నివాస ధ్రువీకరణ, సర్టిఫికేట్ జత చేయాలని అన్నారు. మైనారిటీ గురుకుల ప్రవేశాలపై ఇతర వివరాలకు పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ పెద్దపల్లి గర్ల్స్ స్కూల్ 7331170848, పెద్దపల్లి గర్ల్స్ కాలేజీ 9603313883, రామగుండం బాలుర స్కూల్ 7331170845, రామగుండం బాలుర కాలేజీ 9948978628, మంథని గర్ల్స్ స్కూల్ 7995057944, మంథని గర్ల్స్ కాలేజీ 7995057944లో సంప్రదించాలని తెలిపారు.

## జిల్లాలో పలువురు ఎస్ఐలు బదిలీ

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:** జిల్లాలో పలువురు ఎస్ఐలను బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఉత్తర్వులు జారీ చేశారు. రాజన్న సిరిసిల్ల డిఎస్‌బిలో ఎస్ఐగా పని చేస్తున్న ఎల్.శ్రీకాంత్ బోయినపల్లి పిఎస్‌కు, మరో ఎస్ఐ కె.ప్రశాంత్ రెడ్డి తంగళ్ళపల్లి పిఎస్‌కు బదిలీ అయ్యారు. అదేవిధంగా వేములవాడ టౌన్ పిఎస్ ఎస్ఐ జె.రమేష్ వీర్నపల్లి పిఎస్‌కు, చందుర్తి ఎస్ఐ ఎస్.అశోక్ రుద్రంగి పిఎస్‌కు, సిద్ధిపేట కమిషనరేట్ విఆర్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న బి.రాంమోహన్ గంభీరావ్‌పేట పిఎస్‌కు, తంగళ్ళపల్లి ఎస్ఐ వి.వెంకటేశ్వర్లు చందుర్తి పిఎస్‌కు, బోయినపల్లి ఎస్ఐ ఎం.మహేందర్, రుద్రంగి ఎస్ఐ కె.రాజేష్‌లను ఓ/ఓ జోన్ 3కి సరెండర్ చేశారు. అదేవిధంగా వీర్నపల్లి ఎస్ఐ డి.నవతను, గంభీరావ్‌పేట ఎస్ఐ బి.మహేష్‌లను రాజన్న సిరిసిల్ల డిఎస్‌బికి బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## గ్రామ అభివృద్ధి వార్షిక ప్రణాళిక గ్రామసభ వెల వెల బోయిన వైనం

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి గ్రామంలోని గ్రామపంచాయితీ ఆవరణంలో బుధవారం రోజున 2024-25 సంవత్సరానికి వార్షిక ప్రణాళిక రూపొందించుటకు గాను ఏర్పాటుచేసిన గ్రామసభ వెల వెల బోయిన దృశ్యం పలువురిని ఆశ్చర్యానికి గురి చేసింది. గ్రామ పంచాయితీ పాలకవర్గంలో మొత్తం 12 మంది వార్డు సభ్యులు ఉండగా కేవలం ఒక్కరు మాత్రమే హాజరవడం విస్మయం కలిగించింది. అంతే కాకుండా సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ఉన్నత ప్రజాప్రతినిధులు కూడా హాజరు కాకపోవడంపై గ్రామస్థులు అసహనానికి గురైయ్యారు. గ్రామ బాగోగులు చూడాల్సిన, అభివృద్ధి ప్రణాళిక గురించి చర్చించి ప్రజాభిప్రాయ సేకరణ తీసుకోవాల్సిన గ్రామసభ నిండుగా లేకపోవడం కనిపించింది. ఇందులో సర్పంచ్ బెజ్జంకి లక్ష్మన్, పంచాయితీ కార్యదర్శి గడ్డం వెంకటరమణ, వార్డు సభ్యులు పెనుకుల సంపత్, ఐకేపీ సీసీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# రేవంత్ దావోస్ స్వాగతంలో ఇద్దరు జగిత్యాల వాసుల కీలకపాత్ర

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం సమ్మిట్ (ప్రపంచ ఆర్థిక వేదిక శిఖరాగ్ర సమావేశం)లో పాల్గొనడానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి,మంత్రి శ్రీధర్‌బాబు ఈనెల 15న జ్యూరిక్ విమానాశ్రయానికి చేరిన సందర్భంగా స్విట్జర్లాండ్‌లోని తెలుగు ప్రవాసులు ఘన స్వాగతం పలికారు.ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రప్రథమ అధికారిక విదేశి పర్యటన స్వాగత కార్యక్రమంలో జగిత్యాలకు చెందిన ఇద్దరు ప్రముఖులు మహ్మద్ ఇమ్రాన్,మంద భీంరెడ్డిలు కీలకపాత్ర పోషించారు.ఇంటా బయటా ఒకే ఊరివారు అవకాశం ఇస్తే తమ ఆదరాభిమానాలు ప్రదర్శించి సమన్వయంతో పనిచేస్తారు అనే దానికి ఈ కార్యక్రమం నిదర్శనం.ప్రపంచంలో ముఖ్యమైన ఆర్థిక కేంద్రంగా భావించే స్విట్జర్లాండ్‌లో గత 20 ఏళ్లుగా నివసిస్తున్న మహ్మద్ ఇమ్రాన్ ది జగిత్యాల పట్టణం ఖిలాగడ్డ.ఒక బహుళజాతి సంస్థలో సీనియర్ మేనేజర్‌గా పనిచేస్తున్న ఇమ్రాన్ జ్యూరిక్‌లోని తెలుగు ప్రముఖులలో ఒకరు.స్థానిక స్విస్ తెలుగు ప్రవాసులతో అనుసంధానంచేస్తూ సిఎం స్వాగత కార్యక్రమం విజయవంతానికి ఆయన కృషి చేశారు.జగిత్యాలకు సమీపంలోని నాగునూరు-లచ్చక్కపేటకు చెందిన వలస వ్యవహారాల విశ్లేషకులు,టిపిసిసి ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి, ముఖ్యమంత్రి ప్రయాణించిన విమానంలోనే ఢిల్లీ నుంచి జ్యూరిక్‌కు వెళ్లి అక్కడి ప్రవాసీయులతో కలిసి సమన్వయం చేయడంతో స్వాగత కార్యక్రమం



విజయవంతమైంది.స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో జరుగనున్న ఒక అంతర్జాతీయ సదస్సులో పాల్గొనడానికి భీంరెడ్డి అక్కడికి వెళ్లారు.ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి,టిపిసిసి ఎన్నారై సెల్ చైర్మన్ డా.బిఎం వినోద్‌కుమార్‌ల ప్రోత్సాహం మేరకు తానురేవంత్‌రెడ్డి స్వాగత కార్యక్రమాన్ని సమన్వయం చేసినట్లు ఆయన తెలిపారు.

# జమ్మికుంట రైల్వేస్టేషన్ మీదుగా అయోధ్యకు రైలు బండ్లు



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** భారతదేశంతో పాటు ప్రపంచంలోని శ్రీరాముని భక్తులు ఎప్పుడప్పుడ అని ఎదురుచూస్తున్న ఈ నెల 22 సోమవారం రోజు కోసం రాముని భక్తులు కళ్లల్లో వత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుండి ఉత్తరప్రదేశ్‌లోని రామజన్మభూమి అయోధ్య రామమందిరానికి వెళ్లేందుకు జమ్మికుంట, పెద్దపల్లి, రామగుండం రైల్వే స్టేషన్ల నుండి అయోధ్యకు వెళ్లడానికి రైళ్లు అందుబాటులో ఉన్నాయని రైల్వే అధికారులు తెలిపారు. జమ్మికుంట స్టేషన్ మీదుగా లకన్‌పూర్, వారణాసి, ఖాన్‌పూర్, గోరక్‌పూర్ మీదుగా అయోధ్య వెళ్లేందుకు రైలు బండ్లు ఉన్నాయని రైల్వే అధికారులు పేర్కొన్నారు. ఈ ఎక్స్‌ప్రెస్ రైలుబండ్లు మంగళ, శనివారాలు నడుస్తాయని, లకన్‌పూర్ గురువారం, శుక్రవారం నడిచే గోరక్‌పూర్ ఎక్ ప్రెస్, ఉమ్మడి జిల్లాలోని రైల్వేస్టేషన్‌లలో ఆగుతుందని అధికారులు పేర్కొన్నారు. అలాగే సికింద్రాబాద్ కాచిగూడ నుండి గోరక్‌పూర్ ఎక్స్‌ప్రెస్ అయోధ్య జంక్షన్‌కు ప్రతి శుక్రవారం ఉదయం 10.50 నిమిషాలకు బయలుదేరి శనివారం తెల్లవారుజామున 4.30 నిమిషాలకు అయోధ్య జంక్షన్ చేరుకుంటుందని, ఆంధ్రప్రాంతం నుండి అయోధ్యకు వెళ్లాలనుకునేవారు ఇటు తెలంగాణ జిల్లాల నుండి, అయోధ్యకు వెళ్లాలనుకునేవారు ఖాజీపేట రైల్వే జంక్షన్‌లో రైలు ఎక్కి ప్రయాణం చేసే సదుపాయం ఉందన్నారు. ఆంధ్రప్రాంతం విజయవాడ జంక్షన్ నుండి అయోధ్య జంక్షన్‌కు ప్రతి సోమవారం శ్రద్ధసేతు ఎక్స్‌ప్రెస్ బయలుదేరుతుందని రైల్వే అధికారులు తెలిపారు.

# అభివృద్ధి పేరిట పైసా వసూల్

- పర్మిషన్ ఉన్న గ్రామ పంచాయతీ పేరిట వసూళ్లు
- ఒక్కో ట్రాక్టర్‌కు రూ.150లు
- ఎలాంటి రశీదు లేకుండా వసూళ్ల పర్వం
- ఈ పైసలు ఎక్కడ ఖర్చు చేస్తున్నారని స్థానికుల ఆరోపణ
- అదనంగా పైసలు తీసుకోవడంతో నష్టపోతున్నామంటున్న ట్రాక్టర్ యజమానులు



**కోనరావుపేట,ప్రభాతవార్త:** ప్రభుత్వం నిబంధనలకు లోబడి ఇసుక రవాణా చేపడుతున్నప్పటికి, అదనంగా వసూళ్లకు పాల్పడుతున్నారు. రెవెన్యూ, పోలీసు శాఖల నుంచి అన్ని అనుమతి పత్రాలు తీసుకోని, వారానికి రెండు సార్లు ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ యజమానులకు మాత్రం తిప్పలు తప్పడం లేదు. అన్ని పత్రాలు ఉన్నప్పటికి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో అభివృద్ధి పేరిట అదనంగా డబ్బులు వసూళ్లకు తెరలేపారు. ఒక్కో ట్రాక్టర్ నుంచి రూ.150లు ముక్కు పిండి వసూళ్లు చేస్తున్నారు. ఇదేంటని అడితే ట్రాక్టర్‌ను గ్రామం నుంచి వెళ్లనియమే సమాధానం రావడంతో గత్యంతరం లేక ట్రాక్టర్ యజమానులు చెల్లించకతప్పడం లేదు. కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామ



శివారులోని మూలవాగు నుంచి ప్రతి బుధవారం,శుక్రవారం రెవెన్యూ,పోలీస్‌శాఖల అనుమతి పత్రాలతో ఇసుకను ఆయా గ్రామాలకు రవాణా చేస్తున్నారు. అయితే ఇక్కడ మాత్రం ప్రభుత్వం అనుమతికి కోసం చెల్లించే రుసుం కంటే, గ్రామ పంచాయతీ వారు ఏర్పాటు చేసిన సదరు వ్యక్తికి ప్రతి ట్రాక్టర్ టిప్పుకు రూ.150లు చెల్లించాలనే డిమాండ్ పెట్టారు. కాగా ఈ విషయమై అధికారులను అడుగగా,ఇలాంటి వసూళ్లకు అనుమతి లేదని, ఒక్కసారి ట్రాక్టర్ యజమాని ప్రభుత్వానికి చలాన రూపంలో రుసుం చెల్లించిన తర్వాత ఇతరులకు చెల్లించనవసరం లేదని అధికారులు చెబుతున్నారు.కాగా ఇలా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారి పై చర్యలు తీసుకోవాలని, ఒక్క ట్రిప్పుకు అదనంగా డబ్బులు చెల్లిస్తే, తాము నష్టపోతున్నామని ట్రాక్టర్ యజమానులు వాపోతున్నారు. గ్రామాల్లో ఇళ్లు,ఇతర నిర్మాణాలు చేపట్టే వారికి ఇసుక కొరత తీవ్రంగా ఉందనీ,అదనంగా పైసల్ వసూలు చేపడితే సామన్యుడి పై అదనంగా ఆర్థిక భారం పడే పరిస్థితి నెలకొంటుంది. ఇప్పటికైనా అదనంగా డబ్బులు వసూళ్లను అధికారులు కట్టడి చేయాలని కోనరావుపేట ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు కస్తూరి భగవంత్‌రెడ్డి, మహిపాల్‌లు డిమాండ్ చేస్తున్నారు.

# చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

**- జూనియర్ సివిల్ జడ్జ్ శ్యాం ప్రసాద్**

**ధర్మపురి,ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ధర్మపురి జూనియర్ సివిల్ కోర్టు జడ్జ్ శ్యాం ప్రసాద్ అన్నారు.న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో ధర్మపురి మండలంలోని ఆక్సాయిపెల్లి గ్రామంలో న్యాయవిజ్ఞాన సదస్సును బుధవారం నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై గ్రామస్తులకు న్యాయపరమైన సూచనలు అందించారు.నిరుపేదలు లీగల్ కౌన్సిల్ ద్వారా తమకు అవసరమైన న్యాయ సలహాలను ఉచితంగా పొందవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం సత్యనారాయణ,స్థానిక న్యాయవాదులు పాల్గొన్నారు.



# ప్రథమ చికిత్స కేంద్రాలు ఆకస్మిక తనిఖీలు

**- జిల్లా వైద్యాధికారి పుప్పాల శ్రీధర్**



**వెల్గటూర్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలో ఆర్ఎంపిలు నిబంధనలకు విరుద్ధంగా ప్రథమ చికిత్స కేంద్రాలకు తప్పని అనుమతులు పొందాలని లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్యాధికారి పుప్పాల శ్రీధర్ హెచ్చరించారు.బుధవారం మండల కేంద్రంలో ఆయన ప్రోగ్రాం అధికారి ఆకుల శ్రీనివాస్‌తో కలిసి పలు ప్రథమ చికిత్స కేంద్రాలను తనిఖీ చేశారు.అనుమతి లేని ఒక ల్యాబ్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు.వైద్య చికిత్సలో వాళ్ల పరిమితులను వాళ్లకు గుర్తుకు చేస్తూ,ప్రథమ చికిత్స కేంద్రాలకు అనుమతి పొందాలని వారం రోజులు గడువిచ్చినట్లు తెలిపారు.కమిషన్లకు ఆశపడి రోగులను భయబ్రాంతులకు గురిచేస్తే ఆధారాలతో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి శ్రవణ్‌కుమార్,సిహెచ్‌వో జగన్,సూపర్వైజర్ శ్రీనివాస్,వైద్య సిబ్బంది ఉన్నారు.

వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
జగిత్యాల జిల్లా : గొల్లపల్లి, బీర్‌పూర్, భీమారం
పెద్దపల్లి జిల్లా : ధర్మారం
సిరిసిల్ల జిల్లా : వీర్నపల్లి, బోయినపల్లి
కరీంనగర్ జిల్లా : కరీంనగర్ టౌన్, కరీంనగర్ క్రైం, హుజూరాబాద్ టౌన్, హుజూరాబాద్ రూరల్, సైదాపుర్, గన్నేరువరం
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364